Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 12

శనివారం, 15 మార్చి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక మరింత ఆలస్యం

### అధిష్ఠానం తర్జనభర్జన.. ఢిల్లీ చుట్టూ ఆశావహుల ప్రదక్షిణలు



హైదరాబాద్, మార్చి 14: బీజేపీ తెలంగాణ అధ్యక్షుని నియామకం మరింత ఆలస్యమయ్యే లా ఉంది. ముందుగా పార్టీ నేతలు పేర్కొన్న ప్రకారం ఈనెల రెండో వారంలోపు నియామకం చేపట్టాల్సి ఉంది. అయితే ఎవరిని నియమించాలనే అంశం అధిష్ఠానానికి తలనొప్పి వ్యవహారంగా మారిందని తెలుస్తోంది. గతంలో ఎప్పుడు లేనంత పోటీ నెలకొన్న నేపథ్యంలో అధ్యక్ష పదవికి పైర వీలు, ప్రయత్నాలు భారీగా పెరిగాయ ని తెలుస్తోంది. అందుకే ఎవరిని అధ్యక్షున్ని చేయాలనే అంశంపై పార్టీ పెద్ద లు సమాలోచనలు చేస్తున్నారని - 2వ పేజీలో



రెండోవారంలోనే 40డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

గతేడాది నాలుగో వారంలో 40 డిగ్రీలు

రాబోయే రోజుల్లో 2 నుంచి 4డిగ్రీలు పెరిగే అవకాశం

ఉత్తర తెలంగాణకు ఎల్లో అలర్ట్

ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్‌లో వడగాలులు!



# సెగల సూరీడు!

**హైదరాబాద్, మార్చి 14**: రాష్ట్రంలో ఎండలు కాకపుట్టిస్తు న్నాయి. మార్చిలోనే మాడ పగులగొడుతు న్నాయి. శుక్రవారం పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోద య్యాయి. ఆదిలాబాద్‌లో 40.3 డిగ్రీలు నమోదుకాగా.. నిజామాబాద్‌లో 40.1 డిగ్రీలు రికార్డు కావడం గమనార్హం. గతేడాది మార్చి నాలుగోవారంలో కొన్ని జిల్లాల్లో 40 డిగ్రీలు నమోదుకాగా ఈసారి రెండోవా రంలోనే ఆ మార్క్ దాటింది. రాబోయే మూడు రోజులపాటు రాష్ట్రంలో కనీసం 2 నుంచి 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతా వరణశాఖ అధికారి ధర్మరాజు 'విజయ క్రాంతి'కి తెలిపారు. ఈ లెక్కన గతేడాది కంటే ఈసారి ఎండలు దంచికొట్టే అవకాశా లు ఉన్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ లోని ఏడు జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువ ఉండే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో వడగాలులు వీచే అవ కాశం ఉందని వెల్లడించారు.

#### నేడు ఎల్లో అలర్ట్ జారీ..

ఎండల తీవ్రత నేపథ్యంలో ఉత్తర తెలం గాణలోని పలు జిల్లాల్లో ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజా మాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలు ఎల్లో అలర్ట్ జారీ చేసిన జాబితాలో ఉన్నాయి. ఈ జిల్లాలో వడగాల్పుల పరిస్థితులు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. ఇదిలాఉండగా హైదరాబాద్ సహా సెంట్రల్ తెలంగాణలో సగటును 39 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు ఐఎండీ పేర్కొంది. ఇక్కడ కనిష్ఠ టెంపరేచర్ 23 డిగ్రీలు నమోదువుతున్నట్లు వివరించింది.

#### ఆ జిల్లాల్లో 44 డిగ్రీలు?

**ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో రాబోయే రెండు రోజుల పాటు ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఈ క్రమంలో ఆ జిల్లాలో 15, 16 తేదీల్లో 41 నుంచి 44 డిగ్రీల వరకు నమోదుకావొచ్చని చెప్పింది. ఒకవేళ 44 డిగ్రీలు నమోదైతే.. ఆ జిల్లాకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేస్తుందని వాతావరణశాఖ వర్గాలు వెల్లడించాయి.**

# బీజేపీతో రేవంత్ డీల్!

### సీఎం పదవి కాపాడుకునేందుకే రహస్య భేటీలు

### ఢిల్లీలో చిట్‌చాట్‌లు.. గల్లీలో హెూదాను మరిచి తిట్లు

### బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, మార్చి 14:** బీజేపీతో సీఎం రేవంత్‌రెడ్డి చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సీఎం పదవి కాపాడుకునేందుకే ఆ పార్టీ నేతలతో రేవంత్ డీల్ కుదుర్చుకున్నట్లు చెప్పా రు. రేవంత్‌ది సెల్ఫ్ డబ్బా అని, ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లు చేస్తూనే గల్లీలో హెూదాను మరిచి తిట్ల దండకం ఎత్తుకుంటు న్నారని విమర్శించారు. బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకుంటున్న "చీఫ్ మినిస్టర్" రేవంత్‌పై చర్య తీసుకునే దమ్ము కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఉందా?- అని ఎక్స్‌లో కేటీఆర్ ప్రశ్నిం చారు. త్వరలో పోయే తన సీఎం పదవిని కాపాడుకోవడానికి బీజేపీ నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ముఖ్యమం త్రిగా ఉంటూ బీజేపీ నేతలతో సీక్రెట్ మీటిం గ్స్ పెట్టుకోవడం దగుల్బాజీ రాజకీయమని మండిపడ్డారు. ఇలాంటి చిల్లర రాజకీయాన్ని తెలంగాణగడ్డపై ఎప్పుడూ చూడలేదన్నారు. ఏదో గూడుపుఠాణి చేసి తెలంగాణను ఆగం చేయడానికే ఈ తెరచాటు సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలతో దొరికిపోయిన రేవంత్‌రెడ్డిపై చర్య తీసుకునే ధైర్యం అసలు రాహుల్‌గాంధీకి ఉందా అన్నారు. ఓవైపు బీజేపీ నేతలతో కుస్తీపడుతున్నట్టు బయట ఫోజులు కొడుతూ, దొంగచాటుగా వాళ్లతో దోస్తీ చేయడమే కాంగ్రెస్ సంస్కృతా అని ప్రశ్నించారు. ఒకవైపు పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, గురుకులాల్లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా ఒక్క సమీక్ష సమావేశం నిర్వహించే సమయంలేని సీఎంకు, ఈ రహస్య సమావేశాలకు మాత్రం టైమ్ దొరకడం క్షమించలేని ద్రోహం అని కేటీఆర్ మండిపడ్డారు. - మిగతా 2వ పేజీలో

# టాప్ 10లో ఒక్కరే మహిళ

### మిగతా తొమ్మిది ర్యాంకులు పురుష అభ్యర్థులవే..

### మొదటి-50 ర్యాంకర్లలో నలుగురే మహిళలు

### గ్రూప్-3 ఫలితాల్లో పురుషులదే హవా

### 17న హాస్టల్ వెల్ఫేర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పరీక్షల ఫలితాలు



**హైదరాబాద్, మార్చి 14:** టీజీపీఎస్సీ దూకుడు పెంచుతు న్నది. గ్రూప్స్ ఫలితాలను వెనువెంటనే విడుదల చేస్తున్నది. ఇప్పటికే గ్రూప్-1, గ్రూప్- 2 ఫలితాలు విడుదల చేసిన టీజీపీఎస్సీ శుక్రవారం గ్రూప్ -3 ఫలితాలు సైతం విడుదల చేసింది. హైదరాబాద్ నాంపల్లిలోని టీజీపీఎస్సీ కార్యాలయంలో ఈ మేరకు కమిషన్ చైర్మన్ బీ వెంకటేశం అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్ జాబితాను వెబ్‌సైట్‌లోకి విడుదల చేశారు. టాప్-10 ర్యాంకులు సాధిం చిన వారిలో ఒక్కరే మహిళ అభ్యర్థి కాగా, మిగతా తొమ్మిది ర్యాంకులు పురుష అభ్యర్థులవే. అలాగే టాప్-50 ర్యాంకులు సాధిం చిన వారిలో నలుగురు మాత్రమే మహిళలు. అలాగే టాప్-92 మంది ర్యాంకులు సాధించిన వారిలో పదిమంది మాత్రమే మహిళలు ఉన్నారు. గ్రూప్-3 పరీక్షను 450 మార్కులకు నిర్వహించగా.. మొదటి ర్యాంకర్ 339.239 మార్కులు, సెకండ్ ర్యాంకర్ 331.299 మార్కులు, మూడో ర్యాంకర్ 330.427 మార్కులు సాధించారు. మహిళల్లో టాప్ ర్యాంకర్ 325.157 మార్కులు సాధించారు. అభ్యర్థులు తమ లాగిన్ ఐడీలతో వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఓఎంఆర్ షీట్లు చూసుకోవచ్చని టీజీపీఎస్సీ తెలిపింది. అలాగే 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులు, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పరీక్షల తుది ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించింది. ఇక మిగిలిన నోటిఫికేషన్లపై త్వరలోనే స్పష్టత ఇస్తామని, పరీక్షల ఫలితాలపై ఎవరూ తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని సూచించింది.

# కోడిపందేల్లో మీ పాత్ర ఏమిటి?

### ఎమ్మెల్సీ పోచంపల్లిని విచారించిన మొయినాబాద్ పోలీసులు

### అది ఫాంహౌస్ కాదు.. సామాన్ల నిల్వకు రెండు గదులున్నాయ్



**చేవెళ్ల, మార్చి 14:** మొయినాబాద్ మం డలం తోలుకట్టలో ఫాంహౌస్‌లో జరిగిన కోడిపందేల కేసు విషయంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ఈ కేసులో ల్యాండ్ యజమాని అయిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి ఘటన జరిగిన మరునాడు ఫిబ్ర వరి 13న నోటీసులు జారీ చేయగా.. తన కు సంబం ధం లేదని అడ్వొకేట్ ద్వారా సమాధానం ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా పోలీ సులు గురువారం మాదాపూర్‌లోని ఆయన ఇంటికి వెళ్లి మరో సారి నోటీసులిచ్చారు. దీంతో శుక్రవారం ఉదయం 11.30 గం టలకు ఆయన మొయినాబాద్ పీఎస్‌కు వచ్చారు. దాదాపు 4 గంటల పాటు విచా రించిన ఏసీపీ కిషన్, సీఐ పవన్‌కుమార్ రెడ్డి పలు వివరాలు సేకరించారు. సదరు భూఇ ఎప్పుడు కొన్నారు? ఇతరులకు ఎప్పు డు లీజుకిచ్చారు? మీకు తెలియకుండానే కోడి పందేలు జరుగుతున్నాయా? అందులో మీ పాత్ర లేదా? అని తదితర అంశాల మీద ప్రశ్నించారు.

#### 10 ఎకరాల భూమి నాదే..

పోలీసుల విచారణలో ఎమ్మెల్సీ పోచం పల్లి శ్రీనివాస్‌రెడ్డి పలు కీలక విషయాలు వెల్లడిం చినట్టు తెలిసింది. తోల్‌కట్ట గ్రామంలోని సర్వే నెంబర్ 165లో 10.01 ఎకరాల భూమిని 2018లో సేల్‌డీడ్ ద్వారా కొన్నా నని.. అయితే తాను ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నందున ఆ భూమికి సంబంధించిన అన్ని వ్యవహారాలు తన మేనల్లుడు జ్ఞానదేవ్‌రెడ్డి చూసుకుంటున్నట్టు వెల్లడించారు. మీడియాలో ప్రచారమవుతున్నట్టు అందులో ఎలాంటి ఫాం హౌస్, గెస్ట్‌హౌస్ లేదని, కేవలం మామిడి, కొబ్బరి తోటతో పాటు వ్యవసాయ పనిముట్లు పెట్టుకునేందుకు, అక్కడి పనిచేసే వారు ఉండేందుకు రెండు గదులు మాత్రమే ఉన్నట్టు తెలిపారు. జ్ఞానదేవ్ రెడ్డి.. వర్రా రమేశ్‌కుమార్ రెడ్డి, ఎం వెంకటపతిరాజుకు కౌలుకు ఇచ్చినట్టు ఘటన జరిగిన తర్వాతే తనకు తెలిసిందని పోచంపల్లి సమాధానమిచ్చినట్టు సమా చారం. భూమిని కౌలుకు తీసుకున్న వ్యక్తు లు ఇతరుల ద్వారా కోడి పందేలు నిర్వహిం చారని, అందులో తనకెలాంటి సంబంధం లేదని.. వారిపై చర్యలు తీసుకోవాలని ఇప్ప టికే ఫిర్యాదు కూడా చేశానని చెప్పినట్టు తెలిసింది.

#### ఇదీ కేసు..

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం తోలుకట్ట గ్రామ రెవెన్యూలోని ఫాంహౌస్‌లో కోడి పందేలు నిర్వహిస్తున్నారని ఎస్‌ఓటీ పోలీసులకు సమాచారం అందడంతో గత నెల 12వ తేదీ రాత్రి దాడులు నిర్వహిం చారు. రాజేంద్రనగర్ - మిగతా 2వ పేజీలో


# తెలంగాణ నేలకు వందనం

### 'జనసేన' ఆవిర్భావ సభలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

### గద్దర్ తనను ప్రోత్సహించారంటూ ఆయనకు నివాళి

### తన పార్టీ మహిళా నేతలు రాణీరుద్రమదేవులంటూ కితాబు

### బండి యాదగిరి పాట, దాశరథి కవితల ప్రస్తావన



**అమరావతి, మార్చి 14:** 'నా జన్మస్థలం తెలంగాణ.. కర్మస్థలం ఆంధ్రప్రదేశ్. తెలంగాణకు నాకు విడదీయలేని అనుబంధం ఉంది. తెలంగాణ అన్నదమ్ములు నాకు పునర్జన్మనిచ్చారు. అందుకే తెలంగాణ నేలకు వందనం' అంటూ జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కొనియాడారు. ఏపీలోని పీఠాపురం శివారు చిత్రా 'జనసేన జయకేతనం' పేరుతో శుక్రవారం రాత్రి నిర్వహించిన జనసేన పార్టీ ఆవి సభలో ఆయన మాట్లాడారు. 'రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తా.. తిరుగు బాటు జెండా పట్టిస్తా.. దుష్టపాలన నుంచి విముక్తి కలిగిస్తా', 'భరతభూమి నేర్పి నదో.. ప్రజాకోటి నేర్పినదో.. నిజం ఏమిటో తెలియదు గానీ, వట్టి చేత్తో శత్రువుపై దూకే శక్తి ఉంది..', 'మూగబోయిన కోటి తమ్ముల గళాల పాట పలికించి.. కదిలి జవమ్ము కూ నా కళానికి బలమిచ్చి నడిపించినట్టి.. నా తెలంగాణ.. కోటి రతనాల వీణ..' అంటూ దాశరథి కృష్ణమాచార్యుల కవితలను పవన్‌కల్యాణ్ ఉటంకించారు. ఒకప్పుడు కరెంట్ షాక్ తగిలి మృత్యుశయ్యపై ఉన్న నన్ను - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగళం - మనసేతం
హైదరాబాద్
శనివారం, 15 మార్చి, 2025

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక మరింత ఆలస్యం

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ శ్రేణులు అంటున్నాయి. ఈ నెలాఖరులోపు కొత్త అధ్యక్షుడిని నియమిస్తా రని ప్రచారం కొనసాగుతోంది. ప్రస్తు తం తెలంగాణలో బీసీవాదంపైనే ప్రధానంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో అధ్యక్ష ఎన్నికపై పార్టీపెద్దలు ఆలోచనలో పడ్డారని అంటున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లతో పెద్దగా సత్తా చాటలేకపోయిన బీజేపీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఏకంగా 8 సీట్లు గెలుచుకొని ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్‌కు సవాల్ విసిరింది. తాజాగా జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీని కూడా కోల్పోగా, బీజేపీ ఏకంగా రెండు సీట్లు సాధించి సత్తా చాటింది. ఇక బీఆర్ఎస్ కనీసం పోటీ కూడా చేయలేకపోయింది. గెలుపు గుర్రం లాంటి పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడి సీటు అంటే ఎంత పోటీ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలోనే ఈ పీఠంపై కన్నేసిన నేతలు.. ఢిల్లీలోని పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. దీనికి తోడు కీలకమైన రాష్ట్రంలో ఎవరికి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుదనే విషయంలో పార్టీ అధిష్ఠానం సైతం రొటీన్‌గా కొందరిపైనే ఆధారపడకుండా వివిధ మార్గాల ద్వారా నివేదికలు తెప్పించుకొని అధ్యయనం చేస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే బీజేపీ తెలంగాణ అధ్యక్షుడి ఎంపిక ఆలస్యమవుతోందని అంటున్నారు. మరోవైపు బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక ఏప్రిల్ మొదటి వారంలో ఉంటుందని పార్టీ నేతలు చెబుతున్నారు.

# కోడిపందేల్లో మీ పాత్ర ఏమిటి?

(మొదటి పేజీ తరువాయి)

డీసీపీ శ్రీనివాస్, చేవెళ్ల ఏసీపీ కిషన్, మొయినాబాద్ సీఐ పవన్‌కుమార్ రెడ్డి తమ 50 మంది సిబ్బం దితో కోడి పందేల శిబిరానికి చేరుకొని పందేల నిర్వాహకుడు, ఏపీకి చెందిన భూపతిరాజు, శివ కుమార్‌వర్మతో సహా 61 మంది పందెం రాయుళ్లను పట్టుకున్నారు. కోడిపందేలు ఆడుతున్న వారి నుంచి 46 కోడికత్తులు, 55 కార్లు, 64 మొబైల్ ఫోన్స్, 84 కోళ్లు, రూ.30 లక్షలు స్వాధీనం చేసు కున్నారు. వీరందరికీ నోటీసులిచ్చి.. విచా రణ కూడా చేశారు. అంతేకాదు పట్టుబడిన 84 కోళ్లలో 3 చనిపోగా మిగతా కోళ్లకు రాజేంద్రనగర్ కోర్టులో బహిరంగ వేలం వేయగా.. రూ.16.60 లక్షలకు అమ్ముడయ్యాయి.

# తెలంగాణ నేలకు వందనం

(మొదటి పేజీ తరువాయి)

కొండగట్టు అంజనేయుడు కాపాడాడని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ అన్నాదమ్ములు ప్రేమన పంచి తనకు పునర్జన్మ కొనియాడారు. 'బండెనక బండి కట్టి.. పదహారు బండ్లు కట్టి ఏ బండ్లో పోతవ్ కొడుకో నైజాము సర్కరోడా' అంటూ తెలంగాణ సాయుధ పోరాట సమయంలో ఎలుగెత్తి పాడిన బండి యాదగిరిని గుర్తు చేసుకుంటూ, ఆ పాట పాడుతూ ఉద్రూత 'ఖుషి' సినిమా చూసి ప్రజాయుద్ధనౌక గద్దర్ తనను ఎంతో ప్రోత్సహించారని, తనపై గద్దర్ ప్రభావం ఉందని స్పష్టం చేశారు. అనంతరం గద్దర్‌కు నివాళులర్పించారు. జనసేన పార్టీ మహిళా నేతలను తనకు రాణీరుద్రమాదేవులుగా కనిపిస్తారని కాకతీయ సామ్రాజ్యాధీశురాలిని గుర్తుచేసుకున్నారు.

# డీలిమిటేషన్‌పై విద్వేషాలు

**దక్షిణాదిన సీట్లు తగ్గుతాయంటూ బీజేపీపై డీఎంకే విష ప్రచారం**

**ఇంటిపోరు, బయటి పోరు తట్టుకోలేకే బీజేపీపై రేవంత్ నిందలు**

**ఎంపీ సీట్లపై కాదు.. కాంగ్రెస్ పార్టీ హామీలపై**

**అఖిలపక్షం ఏర్పాటు చేయాలి: బీజేపీ ఎంపీ డా. కే లక్ష్మణ్**



**హైదరాబాద్, మార్చి 14:** ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేక తను కప్పిపుచ్చుకు నేందుకు డీఎంకే, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడు తున్నాయని బీజేపీ ఓబీ సీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డా. కే లక్ష్మణ్ ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల దక్షిణాది రాష్ట్రాలు ఎంపీ సీట్లు కోల్పోతా యని డీఎంకే విష ప్రచారం చేస్తోందని ఆయన అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం లక్ష్మణ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశాన్ని కాంగ్రెస్ హిందూ, ముస్లింలుగా విభజించిందని.. ఇప్పుడు ఉత్తర, దక్షిణ భారత దేశం పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ చేతులు కలిపాయని.. అందు కు డీఎంకే ఏర్పాటు చేసిన అఖిలపక్షంమే ఉదాహరణ అన్నారు. దక్షిణాదిన ఎంపీలను తగ్గించేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని డీఎంకే అంటోందని కానీ బీజేపీ దక్షిణాదిలో క్రమంగా బలపడుతుంటే తట్టు కోలేక డీఎంకేనే ఇలాంటి ప్రాంతీయవాద కుట్రలు పన్నుతున్నట్లు ఆరోపిం చారు. కర్నాటకలో గాలిలో దీపంలా సిద్దరామయ్య ప్రభుత్వం కొనసాగుతున్నదని, తెలంగాణలో రేవంత్ రెడ్డి ఇంటి పోరు.. బయట పోరు తట్టుకోలేకపోతున్నారని, డీఎంకే రాబోయే ఎన్నికల్లో ప్రజలకు ఏం చెప్పి ఓట్లు అడగాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని.. ఈ విధంగా ఈ మూడు పార్టీలు తమపై ఉన్న ప్రజా వ్యవతిరేకతను తప్పించుకునేందుకు బీజేపీపై, కేంద్రం పై నిందలు వేస్తున్నారని ఆయన అన్నారు.

# బీజేపీతో రేవంత్ డీల్!

(మొదటి పేజీ తరువాయి)

**మాటలు కోటలు..** గల్లీలో హెూదాను మరిచి తిట్లు.. ఢిల్లీలో మాత్రం మీడియాతో చిట్‌చాట్‌లు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. కాలు గడప దాటదు కానీ..ఢిల్లీలో మాటలు కోటలు దాటుతున్నాయని ఎద్దేవా చేశారు. నీళ్లులేక పంటలు ఎండి– పొలాలు బీడువారి అన్నదాతలు అరిగోస పడుతుంటే..కనీసం సాగునీళ్ల పై సమీక్ష లేకుండా ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారని మండిపడ్డారు. "39సార్లు ఢిల్లీకి పోయి మీడియా ముందు సెల్ఫ్ డబ్బా కొట్టుకునుడు తప్ప..ఢిల్లీ నుంచి సాధించిన పని..తెచ్చిన రూపాయి లేదు..రాహుల్‌గాంధీతో నీ సంబంధాల గురించి తెలంగాణకు ఏం అవసరం.. మీ మధ్య సంబంధం ఉంటే మాకేంటి–..ఊడితే మాకేంటి.. తెలంగాణకు ఒరిగేది ఏంటి" అని ప్రశ్నించారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని శాసనసభ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేయడంపై రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం అన్నారు. ప్రజాస మస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న బీఆర్ఎస్ గొంతు నొక్కేందుకే సీఎం రేవంత్‌రెడ్డి సస్పెన్షన్లను ఆయుధంగా మలుచుకున్నారని మండిపడ్డారు. పార్టీ పిలుపు మేరకు గ్రామగ్రామాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వాన్ని ఎండగట్టిన కార్యకర్తలు, నాయకులకు కేటీఆర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఆదాయం మస్తు అప్పుల సుస్తు!

**ఆదాయం 339%.. అప్పులు 435% పెరిగాయ్.. పదకొండేళ్లలో ఇదీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి**

**సొంత రాబడికి కంటే.. అప్పులపైనే ఫోకస్ పెట్టిన ప్రభుత్వాలు**

**ఏ ఏడాది కూడా అంచనాలను అందుకోని ఆమ్దానీ**

**11 ఏళ్లలో ఎనిమిదేళ్లు అంచనాలు దాటిపోయిన ఎఫ్ఆర్‌బీఎం రుణాలు**

**కాళేశ్వరానికి పునాది తర్వాత అమాంతం పెరిగిన అప్పులు**

**అప్పులు, ఆదాయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు దొందూదొందే**

**రోజురోజుకూ దిగజారుతున్న తెలంగాణ ఆర్థిక పరిస్థితి**

**రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులపై బహిరంగంగానే సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన**

**2025 పద్దు వాస్తవానికి దగ్గరగా ఉంటుందా? అని అనుమానాలు!**

*రాష్ట్ర ఖజానా తీవ్రమైన ఒడిదొడు కులను ఎదుర్కొంటున్న వేళ.. రాష్ట్ర ప్రభు త్వం 2025-26 బడ్జెట్‌ను ఈ నెల 19న అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. రాష్ట్రం సిద్ధించిన తర్వాత 11 ఆర్థిక సంవత్సరాలు ముగిసి.. 12వ ఆర్థిక సంవత్సరం లోకి తెలంగాణ అడుగుపెట్టబోతోంది. దశాబ్ద కాలం నిండిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిస్థితి నానాటికీ దిగజారుతుందే కానీ, కుదుటపడ్డ దాఖలాలు కనిపించడంలేదు. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డే రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోం దని బహిరంగ వేదికలపై చెప్పడం.. ప్రభు త్వ దీనస్థితికి అద్దం పడుతోంది. రాష్ట్ర ఆర్థిక గణాంకాలు కూడా సీఎం మాటల ను మరింత బలపర్చేలా ఉండటం గమనార్హం. - హైదరాబాద్, మార్చి 14*

ఈ దశాబ్ద కాలంలో తెలంగాణ సొంత ఆదాయం 339శాతం పెరగ్గా.. అప్పులు మాత్రం ఏకంగా 435శాతం పెరగడం గమనార్హం. రాష్ట్రం ఏర్పడిన తొలి ఏడాది బడ్జెట్‌లో సొంత రాబడులను రూ.80,090.33కోట్లుగా ప్రభుత్వం అంచనా వేయగా.. వచ్చింది కేవలం రూ. 49,779.27కోట్లు మాత్రమే. అంటే ఇది బడ్జెట్ అంచనాల్లో 62.15శాతమే. 2023 –24లో రాష్ట్ర సొంత ఆదాయం రూ. 2.16లక్షల కోట్లు వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. కానీ రూ.1.69లక్షల కోట్లు (78.08) మాత్రమే వచ్చింది. 2014–15తో పోల్చితే 2023–24 నాటికి ఆదాయం 339.67శాతం పెరిగింది. 2024–25 ఆర్థిక సంవత్సరం అయితే పరిస్థితి మరి అధ్వానంగా మారింది. కనీసం గతేడాది వచ్చిన ఆదాయ కూడా రాకపోవడం ప్రభుత్వ ఆర్థిక దీనస్థితిని తెలియజేస్తోంది. 2024–25 ఏడాదిలో జనవరి నాటికి ప్రభుత్వానికి వచ్చిన సొంత ఆదా యం రూ.1.23 లక్షల కోట్లు. కానీ బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.2.21లక్షల కోట్లు అంచనా వేసింది. గతేడాది జనవరి నాటికి ప్రభుత్వానికి రూ.1.36లక్షల కోట్లు వచ్చింది. గతేడాది కంటే ఈసారి పెరగాల్సిన ఆదాయం తగ్గడం ప్రభుత్వాన్ని మరింత కలవరానికి గురిచేస్తోంది.

## అప్పులు పెరుగుడే కానీ తగ్గుడు లేదు

గతంలో ఉన్న బీఆర్ఎస్ సర్కారు అయి నా.. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా అప్పుల విషయంలో ఎవరూ తక్కువ కాదని నిరూపించుకుంటున్నారు. గత 11ఏళ్లలో అప్పులు ఏకంగా 435శాతం పెరగడం గమనార్హం. 2014–15లో ప్రభుత్వం బడ్జెట్ అంచనాల్లో కేవలం 77శాతం మాత్రమే రుణాలను తీసుకొంది. 2016లో బీఆర్ఎస్ సర్కారు కాళేశ్వరం ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. అప్పటి నుంచి అప్పులు అమాం తం పెరిగాయి. బడ్జెట్ అంచనాలను దాటి 2016లో 136.02 శాతం, 2017లో అత్యధికంగా 152.30 శాతం, 2018లో 102.46 శాతం రుణాన్ని ప్రభుత్వం తీసుకొంది. ఇలా ప్రతి ఏడాది బీఆర్ఎస్ సర్కారు బడ్జెట్ అంచనాలకు మించి రుణాలను తీసుకోవడంతో రాష్ట్రంపై తీవ్రమైన భారం పడటం మొదలైంది. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత తాము అప్పులను తగ్గించుకుంటామని ప్రకటించింది. కానీ 2024–25 ఆర్థిక సంవత్సరంలో జనవరి నాటికే ప్రభుత్వం 118.94 శాతం అప్పులను చేసింది. ఫిబ్రవరి, మార్చి నివేదికలు వస్తే.. అది 140శాతం చేరిన ఆశ్చర్యపోనవసరం లేదు. ఇలా, ఏడాదికేడాది అప్పులు పెరగడంతో వాటికి కంటే వడ్డీలు, ప్రిన్సిపల్ అమౌంట్‌లు భారీగా చెల్లిస్తున్న పరిస్థితి నెలకొంది. రాష్ట్రానికి నెలకు వస్తున్న 18వేల కోట్ల ఆదాయంలో 6,500 కోట్లు మిత్తీలకే చెల్లిస్తున్నారంటే.. ఖజానాపై భారం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

**2014-15 నుంచి 2024-25 జనవరి నాటికి రాష్ట్రానికి వచ్చిన సొంత రాబడులు (రూ.కోట్లలో)**

| ఆర్థిక సంవత్సరం | వచ్చిన ఆదాయం | బడ్జెట్ అంచనా | అంచనాల్లో వచ్చిన ఆదాయం శాతంలో |
|---|---|---|---|
| 2014–15 | 49,779.27 | 80,090.33 | 62.15 |
| 2015–16 | 72,882.77 | 94,131.51 | 77.43 |
| 2016–17 | 81,902.02 | 1,00,924.75 | 81.15 |
| 2017–18 | 88,711.17 | 1,13,083.04 | 78.45 |
| 2018–19 | 1,01,418.79 | 1,30,975.11 | 77.43 |
| 2019–20 | 1,02,544.49 | 1,13,099.92 | 90.67 |
| 2020–21 | 99,903.00 | 1,43,151.94 | 69.79 |
| 2021–22 | 1,27,468.54 | 1,76,126.94 | 72.37 |
| 2022–23 | 1,59,349.92 | 1,93,029.40 | 82.55 |
| 2023–24 | 1,69,089.58 | 2,16,566.97 | 78.08 |
| 2024–25 | 1,23,815.60 | 2,21,242.23 | 55.96 (జనవరి వరకు) |

## 2025–26 బడ్జెట్ ఎలా?

బడ్జెట్‌లో సొంత రాబడులు, అప్పులను కలిపి మొత్తం ఆదాయంగా పరిగణిస్తారు. సొంత రాబడులు ఎంత ఎక్కువగా వస్తే రా ష్ట్ర ఆర్థిక పరిస్థితి అంత పటిష్ఠంగా ఉం టు ంది. సీఎం రేవంత్‌రెడ్డే ఆర్థిక పరిస్థితిపై ఆవేదన చెందుతున్న సమయంలో 2025–26 బడ్జెట్ ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడు వస్తున్న వాస్తవ ఆదాయాన్ని లెక్కగట్టి.. దానికి 10 నుంచి 15 శా తం పెంచి ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెడుతుంది. వాస్తవ గణాంకాల ఆధారంగా బడ్జె ట్‌ను ప్రవేశపెడితే..

**మొత్తం పద్దు రూ.2.90 లక్షల కోట్లలోపు ఉంటుంది. ఎన్నో ఆర్థిక కష్టాల నడుమ ప్రవేశపెట్టబోతున్న ఈ బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉంటుందా? లేకుంటే మొత్తం ఆదాయాన్ని పెంచుకోవడానికి అప్పులను ఎక్కువగా చూపిస్తారా? ఈ పద్దును ఎలా ప్రవేశపెట్టబోతోందనేది సర్వత్రా ఉత్కంఠగా మారింది.**

# ఐస్‌క్రీమ్‌లో గంజాయి

**హెూలీ వేడుకల వేళ కలకలం**

**హైదరాబాద్ ధూల్‌పేట్‌లో మరోరకం దందా..**

**కుల్ఫీ, బర్ఫీ, స్వీట్లలో కలిపి విక్రయం**



**హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 14:** అందరూ హెూలీ వేడుకల్లో మునిగిఉన్న వేళ ధూల్‌పేట్‌లో గంజాయి కలకలం రేగింది. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలన కోసం పోలీసులు, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిరంతరం పనిచేస్తున్నా.. అక్రమార్కులు సమయం చూసి తమ బుద్ధిని చూపెడుతున్నారు. అంతటా హెూలీ వేడుకలు జరుగుతుండగా.. ధూల్‌పేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌పరిధిలోని మచిలీపుర,బలరాంగల్లీ, బేగంబజార్‌లో కుల్ఫీ, బర్ఫీ, స్వీట్‌లో గంజాయి కలిపి విక్రయిస్తున్న ముగ్గురిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. హెూలీ వేడుకల ముసుగులో యథేచ్ఛగా గంజాయి కలిపిన కుల్ఫీ, బర్ఫీ, స్వీట్‌లను తయారుచేసి విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు గుర్తించారు. ధూల్‌పేట్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్, ఎక్సైజ్ ఎస్టీఎఫ్ ఏ టీంలీడర్ నంద్యాల అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హెూలీ వేళ అక్రమార్కులు ఐస్‌క్రీం, బర్ఫీ, స్వీట్‌లలో గంజా యి కలిపి వినియోగదారులకు విక్రయించే అవకాశం ఉందని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్టీఎఫ్ పోలీసులు నిఘా ఉంచారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. మచిలీపురలో సత్యనారాయణసింగ్ అనే వ్యక్తి ఇంట్లో కుల్ఫీ ఐస్‌క్రీమ్‌లో గంజాయి వేసి తయారుచేసి అమ్మడానికి సిద్ధంగా ఉన్న100 బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో బాక్సు 200 ఉంది. సత్యనారాయణసింగ్‌ను అదుపులోకి తీసుకు న్నారు. బలరాంగల్లీలో బల్దేవ్‌సింగ్ అనే వ్యక్తి వద్ద 72బర్ఫీ గోలీల బాక్స్‌లు దాదాపు 200గ్రాములు, బేగంబజార్‌కు చెందిన టీ గంగాధర్ అనే వ్యక్తి వద్ద బంగ్ పేరిట 5గ్రాముల చొప్పున తయారు చేసి విక్రయిస్తున్న గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేశారు. ఎస్టీఎఫ్ టీంను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి అభినందించారు.



రెగ్యులర్‌గా ఐస్‌క్రీం.. పండగ వేళలో గంజాయి కుల్ఫీ, స్వీట్

ధూల్‌పేట్‌లో రెగ్యులర్‌గా కుల్ఫీ, ఐస్‌క్రీం విక్రయిస్తూ జీవనం సాగించేవారున్నారు. కానీ వారిలో కొంతమంది శివరాత్రి, హెూలీ సందర్భంగా గంజాయితో కుల్ఫీ, స్వీట్, బర్ఫీలను తయారుచేసి విక్రయించే అవకాశం ఉన్నట్లు గుర్తించి వారిపై నిఘా పెట్టామని ఎక్సైజ్ పోలీసులు చెప్పారు. దీంతో పండగపూట పోలీసులు, ఎక్సైజ్ నిఘా ఉండకపోవచ్చనే ఉద్దేశ్యంతో, సొమ్ముచేసుకోవచ్చనే ఆశతో వీటిని తయారుచేసి నట్లు గుర్తించామన్నారు. ఎలాంటి సంఘటనలు జరగొద్దని మద్యం విక్రయాలనే నిలిపివేశామని, గంజాయి విక్రయం, వినియోగం జరిగితే సహించేది లేదని హెచ్చరిం చారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏడు నెలలుగా తాము చేపట్టిన 'ఆపరేషన్ ధూల్‌పేట్' తో గంజాయి విక్రయాలు భారీగా తగ్గాయని, 95శాతం మంది దందాను ఆపి వివిధ పనులు చేసుకుంటున్నారన్నారు. ధూల్‌పేట్‌లో గంజాయి విక్రయం జరిగే అవకాశం లేదని ఇక్కడకు వచ్చే వినియోగదారులైనా, విక్రయదారులైనా జైలుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఘనంగా నీలం మధు జన్మదిన వేడుకలు





వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో నీలం అభిమానుల సేవాకార్యక్రమాలు.. కాంగ్రెస్ నేత, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పటాన్ చెరు నియోజకవర్గంతో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో నీలం అభిమానులు బర్త్డే కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకోవడంతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

పటాన్ చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు జరిపించారు. నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నీలం మధు స్వామి వారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్ధించారు. అనంతరం జిన్నారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. పటాన్ చెరు పట్టణంలో ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు మన్నె ప్రశాంత్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్స్, పెన్నులు అందించారు. గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం దాచర్లపల్లి, సిరిసిల్ల జిల్లా మాడేపల్లిలో ఎన్ ఎం ఆర్ అభిమానుల ఆయా అనాధాశ్రమలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ఎంఆర్ అభిమానులు రక్తదానం చేయడంతో పాటు ఆసుపత్రి ఆవరణలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పనులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు నాయకులు, నీలం అభిమానులు పాల్గొన్నారు..



ఉప్పల్ హెచ్ఎండి లేఅవుట్ లో ఉప్పల్ హెచ్ఎండిఏ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుని ఆనందోత్సవాల మధ్యన హెూలీ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ హెచ్ఎండిఏ వాకర్స్ ప్రతినిధి..ప్రముఖ వ్యాపారవేత్త.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు..ఉప్పల్ మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ తెలకల మోహన్ రెడ్డి ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఉప్పల్ హెచ్ఎండిఏ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకుంటున్న దృశ్యం.

- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## డివిజన్ పరిధి కాలనీలో హెూళీ సంబరం... సప్త వర్ణ శోభితం

### అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న సమారాధన




కూకట్‌పల్లి, మార్చ్ 14(వాయిస్ టుడ): శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ శ్రీనివాస్ కాలనీలోని బీఎంఆర్ రెసిడెన్సీలో శుక్రవారం హెూలీ సంబరాలను చిన్నారులు, పెద్దలు, మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగను చిన్న పెద్ద అందరు కలిసి రంగులు చల్లుకుంటూ సంబురంగా గడిపారు. ప్రధానంగా డీజే పాటలు సాంస్కృతిక నృత్యాలతో వేడుకలు అంబరాన్ని అంటాయి. మధ్యాహ్నం అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో అందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్ నాయక్, మురారి, శ్రీనివాస్, ఆకుల వాసు, సుమన్ బాబూ, శ్రీహరి, విష్ణువర్ధన్ రెడ్డి చైతన్య కుమార్ రెడ్డి, నాగరాజు, గోపి కృష్ణ రెడ్డి, రమేష్, ఉన్నారు.

## రామేశ్వరం బండ గ్రామంలో మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డి ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : పఠాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని రామేశ్వరం బండ గ్రామంలో మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డి ఆధ్వర్యంలో హెూలీ సంబరాలను యువతతో కలిసి ఘనంగా నిర్వహించారు, అనంతరం మాట్లాడుతూ అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు మా రామేశ్వరం బండ గ్రామంలో కుల మతాల అతితంగా ప్రతి పండుగను మాది అనుకొని నిర్వహిస్తాము, హెూలీ పండుగ రోజున చిన్న పిల్లల నుండి యువత పెద్దవారు అందరూ కలిసి డప్పులతో, డిజె పాటలతో రేన్ డాన్స్ చేస్తూ ఒకరికి ఒకరు రంగులతొ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్న కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు

కూకట్‌పల్లి, మార్చ్ 14(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కూకట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సౌజన్యంతో అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కొల్లాశంకర్, సత్యసాయి, అడబాల షణ్ముఖ, బలిజేపల్లి శంకర్రావు, పులగం సుబ్బు, మూసాపేట్ డివిజన్ జనసేన నాయకులు సుదర్శన్, వెంకటస్వామి, కిరణ్ రెడ్డి, అంజిబాబు, తిరుపతిరావు, సంతోష్, కుమార్, లక్ష్మీనారాయణ, రఘు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయనిది

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



కూకట్‌పల్లి, మార్చ్ 14(వాయిస్ టుడ) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బేగంపేట్ డివిజన్ (149) చెందిన గంశత్ రౌత్ కు అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో రూ. 60 ల చెక్కు మంజూరైయ్యాయి. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధర కాస్తు చేసుకున్నారు. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, కూకట్ పల్లి ఏంసి డైరెక్టర్ అరుణ్, బోయినపల్లి ఏం సి డైరెక్టర్ అస్లాం, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## బోరబండలో హెూలీ సంబరాలు

జూబ్లీహిల్స్ 14 మార్చ్( వాయిస్ టుడే ): హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. బోరబండ డివిజన్ రాజ్ నగర్ లో హెూలీ సంబరాలలో డివిజన్ కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మరియు నగర బీసీ సంఘము సెక్రెటరీ మహేష్ కాసుల మరియు రాజ్ నగర్ బస్తి వాసులు.. ప్రతీ సంవత్సరం ఘనంగా హెూలీ జరుపుకుంటున్నాం . చిన్న పెద్ద తేడా లేకుండా కులమతాలకతీతంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. అందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది..



## సత్యదేవుని కల్యాణంలో పాల్గొన్న రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి): శ్రీ రామ సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న సత్యదేవుని కళ్యాణోత్సవం లో పాల్గొన్న రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు అందించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఈవో భారతి, శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, డివిజన్ ప్రధాన కార్యదర్శులు, సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణ దాస్, అంబటి భాగ్యలక్ష్మి,తాళ్ల మంగా గౌడ్,వీణ,శీలం సుధా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డికి హెూలీ శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

ఉప్పల్ )వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి హెూలీ పండుగ శుభకాంక్షలు తెలియజేసిన మైనార్టీ నాయకులు బద్రుద్దిన్,రహీం,ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైరీ నవీన్ గౌడ్,ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఖైరతాబాద్ బీజేపీ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు ఘనంగా సంబరాలు

హైదరాబాద్, మార్చి 14బీ( వాయిస్ టూ డే) : రంగుల పండుగ హెూలీ సందర్భంగా ఖైరతాబాద్ బీజేపీ డివిజన్ లో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి నేతృత్వంలో సాగర్ సొసైటీ వద్ద హెూలీ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు, కార్యకర్తలు ఒకచోట చేరి రంగులాట ఆడి, ఐక్యత, స్నేహభావం, హర్షోల్లాసాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా చింతల రామచంద్ర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. హెూలీ పండుగ ధర్మంపై అధర్మం విజయం సాధించిన దినాన్ని సూచించడంతో పాటు,సమాజంలో ఐక్యత, స్నేహబంధాలను బలపరచే పండుగ అని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు బీజేపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలియజేశారు.ఈ వేడుకలో చాందర్ శేఖర్, శ్రవణ్ యాదవ్, కేశ బోయిన శ్రీధర్, సుధాకర్, మల్లేశ్, మైలాపాల్ రెడ్డి, చకరి శ్రీను, అరుణ్ సహా అనేక మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్నేహభావంతో, ఆనందోత్సాహాలతో ఈ వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ బీజేపీ అందరికీ హెూలీ శుభాకా ంక్షలు తెలియజేస్తూ, సమాజంలో ఐక్యత, ఆనందం, శాంతి, అభివృద్ధి కలగాలని ఆకాంక్షిస్తోంది.

## చిన్న మైల్ కుటుంబం హెూలీ సంబరాలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : చిన్న మైల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి. నివాసంలొ మిత్రులు మరియు కార్యకర్తలతో కలిసి హెూలీ సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంజి రెడ్డి మాట్లాడుతూ సప్త వర్ణాలు చిరుజల్లులుగా మారి దేహాన్ని తడిపే రంగుల వేడుక హెూలీ ఆత్మీయులతో ప్రేమానుబంధాలు వసంతంలా వికసించాలా చేసే సంబరం హెూలీ రాధాకృష్ణుల ప్రేమ గీతాల గాన విభావరి మధుర హెూలీ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అందమైన హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ప్రజలు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 15 మార్చి 2025



## హెూలీ అందరి జీవితాల్లో రంగులు నింపాలి

### ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

సికింద్రాబాద్ మార్చి 14 వాయిస్ టుడే ప్రతినిధి: హెూలీ పండుగ అందరి జీవితాల్లో రంగులు నింపాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శుక్రవారం రోజు ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్లోని ఇందిరాపార్క్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూలీ పండుగ సంబరాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హెూలీ పండగ ప్రజల కష్టాలన్నీ తొలగించాలని, ప్రజల జీవితాలు ఆనందమయం కావాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ప్రభాకర్ యాదవ్, నరేందర్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, నాయకులు రామచందర్, తదితరులు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిపై చిక్కడపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

### కేసు నమోదు చేయాలని ముఠా జయసింహ విజ్ఞప్తి

సికింద్రాబాద్, మార్చ్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) మాజీ సీఎం కేసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ రేవంత్ రెడ్డి పై క్రిమినల్ కేసు బుక్ చేయాలని విజ్ఞప్తి చేస్తూ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్లో శుక్రవారం సాయంత్రం టిఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ యువ నేత ముఠా జై సింహ చిక్కడపల్లి ఇన్స్పెక్టర్ రాజునాయక్ ని కలిసి సీఎంపై కేసు నమోదు చేయాలని కోరుతూ విజ్ఞాపన పత్రంసమర్పించారు.



## యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్

**యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ను శాలువాతో సత్కరిస్తున్న సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి యాదగిరిగుట్టకు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్కి స్వాగతం స్వామివారి దర్శనం అనంతరం పూలమాల శాలువాతో సన్మానం రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ గూడూరు నరసింహ ముదిరాజ్ రాష్ట్ర జెయింట్ సెక్రటరీ సుబ్బూరు శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం అనంతరం తెలంగాణలో ప్రసిద్ధి చెందిన పెద్ద పుణ్యక్షేత్రం శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి ప్రత్యేక పూజలతో నిర్వహించడం జరిగింది అలాగే మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి,పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వం 14 నెలలు సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు బలోపేతం కొరకు ప్రజలకు అనుబంధంగా ఉండి ప్రభుత్వం చేసిన పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే రోజు ల్లో స్థానిక సంస్థ ఎన్నికలు గెలుపు కొరకు పథకాలు మహిళలకు ఉచిత బస్సు కరెంటు 200 యూనిట్లు లోపు ఉచితం సబ్సిడీ గ్యాస్ మరియు రైతుబంధుగాని రుణమాఫీ గాని గుణమాఫీ చేసిన రేషన్ కార్డులు 5 లక్షల ఇంద్రమ్మ హౌస్ లోన్స్ మరెన్నో సంక్షేమ పథకాలు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బోనగిరి ఎమ్మెల్యే కుంభవ అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వారి నాయకత్వంలో జిల్లావ్యాప్తంగా సేవాదళ్ నాయకులు పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ జిల్లా జనరల్ సెక్రటరీ ఎండి వాజిద్ మండల అధ్యక్షులు ఉప్పునూతలరాజశేఖర్ మోటకొండూరు అధ్యక్షులు జల్తా రాజ్ యాదగిరిగుట్ట ప్రెసిడెంట్ అంకం రాజేష్ యాదగిరిగుట్ట బ్లాక్ అధ్యక్షుడు రంగ ఆంజనేయులు దుంకెన వెంకటేష్ సైదాపురం సురేష్ రాజు గౌడ్ భువనగిరిమండల ఆర్గనైజర్ బత్తిని జితేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లలిత జ్యువెలరీలో బంగారం మాయం

పంజగుట్ట: లలిత జ్యువెలరీ లో బంగారం మాయమైన సంఘటన పంజగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల ప్రకారం.. శుక్రవారం లలిత జ్యూయలరీ షాప్కు ఓ ఆగంతకుడు బంగారు నగలు కొనడానికి వచ్చాడు.ఆ సమయంలో షాపు సేల్స్మెన్ బంగారు కాయిన్లు చూపించాడు.ఈ సమయంలో ఆగంతకుడు బంగారు కాయిన్ స్థానంలో వెండి బిళ్ళకు బంగారు పూత పూసి మోసం చేశాడు. తర్వాత విషయం తెలుసుకున్న షాపు వారు సీసీ కెమరాలో చూడగా బండారం బయట పడింది. దీంతో ఈ విషయమై పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని సీసీ ఫుటేజ్ ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సిగ్గు సిగ్గు... సిగ్గు సిగ్గు...ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెండ్ చేయడం సిగ్గు, సిగ్గు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కుత్బుల్లాపూర్ లో ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు...**



కుత్బుల్లాపూర్ మార్చ్ 14(వాయిస్ టుడే) : బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కేటీఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో "దిష్టిబొమ్మ దగ్ధం" కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండానే అమలు చేసినట్లు గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం తెలియజేయడం ప్రభుత్వ చేతగానితనాన్ని తెలియజేస్తుంది. ఆరు గారెంటీలను అమలుపరిచే దమ్ము, ధైర్యం లేక గవర్నర్ ప్రసంగం ద్వారా అమలు కానీ హామీలను అమలు పరిచామని అబద్ధాలు చెప్పడం పేరు గొప్ప... ఊరు దిబ్బ అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఉందని, ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సభ నుండి సస్పెండ్ చేయడమంటే ప్రజా సమస్యలను వినే పరిస్థితిలో ప్రభుత్వం లేదనేది స్పష్టమవుతుందన్నారు. అనంతరం ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, జగద్గిరి గుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, డాక్టర్ హుస్సేన్, కమలాకర్, నరేందర్ రెడ్డి, ఎండి గౌస్, మక్సుద్ అలీ, సమ్మయ్య నేత, నదీమ్ రాయ్, ఇబ్రహీంఖాన్, గుబ్బల లక్ష్మీనారాయణ, మూసాఖాన్, మసూద్, కార్తీక్ గౌడ్, సాజిద్, మహమ్మద్ యూసుఫ్, మెట్ల శ్రీను, శ్రీశైలం, ఏసు, నవాబ్, అల్లావుద్దీన్, జునైద్, బండ మహేందర్, కొండా శ్రీనివాస్, ఇస్మాయిల్, ఆసిఫ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నక్రాంతి కాలనీలో ఘనంగా హెూలీ పండుగ సంబరాలు



సికింద్రాబాద్/మేడిపల్లి, మార్చి14 (వాయిస్ టుడే ప్రతినిధి) : శుక్రవారం హెూలీ పండుగ పురస్కరించుకొని బోడుప్పల్ లోని చెంగిచెర్ల చిన్నక్రాంతి కాలనీ లో కాలని వాసులు హెూలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో రంగులు చల్లుతూ ఒకరికి ఒకరు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హెూలీ పండుగ లాగానే అందరి జీవితాలు రంగుల మయం కావాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు బత్తిని శంకర్ గౌడ్,రాంచందర్, నిలుగొండ వెంకటేష్ గౌడ్, నల్లగంటి నరేష్, కురుమ యువ చైతన్య సమితి రాష్ట అధ్యక్షులు గొరిగె నర్సింహ్ కురుమ,శ్రీనివాస్, విక్రమ్ గౌడ్,శివ,రాజేందర్ రెడ్డి, మస్తాన్ భాస్కర్, బాపు రాజు,ఉమేష్,రామరాజు,నవీన్ రెడ్డి,ప్రవీణ్,మల్లేష్,శ్రీనివాస్ చారి, భాస్కర్, రవీందర్, సంతోష్ ,శ్రీకాంత్, సతీష్, జగన్ గౌడ్,అనీల్ రెడ్డి,ప్రవీణ్, చిందం మల్లేశ్,చిన్నాక్రాంతి కాలనీ పెద్దలు, యువత, చిన్నారులు,కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిపై ఓయూ పోలీసులకు ఫిర్యాదు

### ఓయూలో బీఆర్ఎస్వీ విద్యార్థుల ఆందోళన

సికింద్రాబాద్, మార్చి14(వాయిస్ టుడే ప్రతినిధి): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్చేస్తూ బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో శుక్రవారం ఇఫ్లూ చౌరస్తాలో ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు విద్యార్థులను అరెస్టు చేసి లాలాగూడ, చిలకలగూడ పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్ ను మార్చురి కి పంపిస్తా అంటూ వ్యాఖ్యలు చేయడం, కేసిఆర్ హత్య కు పన్నాగం పన్నావు కనుకే మార్చురి అని మాట్లాడుతున్నాడని ఒక సీఎం హెూదాలో ఉన్న రేవంత్ రెడ్డికి తగదని హితవు పలికారు. తక్షణమే రేవంత్ రెడ్డి కేసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఎంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఓయూ ఇన్స్పెక్టర్ రాజేందర్ కు ఫిర్యాదు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కిరణ్ గౌడ్, వేల్పుల వెంకట్, దశరథ్ జంగయ్య, ,రమేష్ గౌడ్, ప్రశాంత్, నరేష్. శ్రీను నాయక్, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ భూముల వేలాన్ని ఆపాలి

**ప్రభుత్వ భూముల్ని, భావితరాలకు కాపాడాలి**

**ప్రభుత్వ హాస్టళ్ళు, గురుకులాలు విద్యా సంస్థలకు స్వంత భవనాలు నిర్మించాలి**



సికింద్రాబాద్, మార్చ్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రభుత్వం గచ్చిబౌలి లోని ప్రభుత్వ భూముల్ని, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కి సంబంధించిన 400 ఎకరాల భూముల్ని వేలం వేసి అమ్మాలని చూస్తుందని దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య చెప్పారు. శుక్రవారం రోజు కాచిగూడలోని ఓ హెూటల్లో ఆల్ ఇండియా ఒబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ వారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్ని కాపాడాలని మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాలు అమ్మితే భావితరాలకు ఏమి మిగులుతుందని ప్రశ్నించారు.

ఏఐఓబిసిఎస్ఏ విద్యార్థులు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ భూముల్ని కాపాడాలని నిర్వహిస్తున్న పోరాటాలకు తాను పూర్తి మద్దతునిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల్ని వేలంలో ఎవరు కొనవద్దని, ఎవరైనా ఆ స్థలాలు కొంటే భవిష్యత్తులో తిరిగి వెనక్కి ఇవ్వాల్సి వస్తుందని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. యూనివర్సిటీ స్థలాల్లో విద్యార్థులకు ఉపయోగపడే రీసెర్చ్ సెంటర్లు నిర్మించాలన్నారు. హాస్టల్లు, గురుకుల భవనాలు యూనివర్సిటీ భవనాలు ఇతర ప్రభుత్వ ఆఫీసులు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అంతే గాక ఇల్లు లేని పేదలకు ఇల్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ స్థలాలు ప్రజల ఆస్తులు వీటిని ప్రజా అవసరాలకు మాత్రమే ఉపయోగించాలన్నారు. అంతే గాని అమ్మడానికి కాదన్నారు. ప్రభుత్వ భూమల్ని అమ్మడం ఆపేయాలన్నారు. మన రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 295 హాస్టళ్ళు నిర్వహిస్తున్నారు. కానీ ఒక హాస్టల్ కి కూడా స్వంత భవనం లేదని, హాస్టళ్ళు ప్రారంభించి 27 సంవత్సరాలు అవుతున్న ఒక దానికి కూడా స్వంత భవనాలు లేకపోవడం అన్యాయమన్నారు. 320 బి.సి గురుకులాలకు స్వంత భవనాలు లేవని, అన్నీ ప్రభుత్వ ఆఫీసులకు, అన్నీ పాఠశాలలకు స్వంత భవనాలు ఉన్నాయి కానీ కేవలం బి.సి హాస్టళ్ళకు, గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించకపోవడం ఏమి న్యాయం అని ప్రశ్నించారు. వందల కోట్ల రూ. పెట్టి ఫ్లై ఓవర్స్, స్కై ఓవర్స్ అండర్ వేవర్స్ నిర్మిస్తున్నారు కానీ ఉన్నత చదువులు చదువుకోనే, బి.సి విద్యార్థులకు స్వంత భవనాలు నిర్మించాలనే ఆలోచన ఎందుకు రావడం లేదన్నారు. దీని మూలంగా మానవ వనరులను తీర్చిదిద్దవలసిన హాస్టళ్ళు, గురుకురాలు సౌకర్యాలు లేక జ్ఞాన వికాసం పొందలేక పోతున్నారని, ఇది ఎదుగుతున్న సమాజనికి నష్టం అని అన్నారు. ఇది బిసి విద్యార్థుల ను నిర్లక్ష్యం చేయడమే అవుతుందన్నారు. మానభవనరులను తీర్చిదిద్దలేకపోవడం దేశానికి తీరని నష్టం అని అన్నారు. స్వంత భవనాలు లేక అద్దె భవనాలలో చాలీచాలని వసతులతో విద్యార్థులు కిక్కిరిసి ఇబ్బందులకు గురవుతున్నారని, అందువల్ల విద్యార్థులు ఆరోగ్యం, చదువు దెబ్బతింతున్నాయన్నారు.

**యు ఓ హెచ్ ను కాపాడండి...**

**పరిశోధన, అభివృద్ధిని రక్షించి, ప్రోత్సహించండి...**

**ఆల్ ఇండియా ఓ బి సి స్టూడెంట్స్ అసోసియేషన్...**

రాజ్యాంగంలోని ఆర్టికల్ 371 ఇ ప్రకారం సిక్స్-పాయింట్ ఫార్ములాలో భాగంగా 1975 లో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (యు ఓ హెచ్) కోసం మొదట గా వాగ్దానం చేసి కేటాయించిన కంచ గచ్చిబౌలి, సెరిలింగంపల్లి లోని 400 ఎకరాల భూమిని తెలంగాణ ప్రభుత్వం వేలం వేయాలని చూస్తుందని, ఈ వేలం వల్ల విశ్వవిద్యాలయం యొక్క భవిష్యత్తు విస్తరణ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపనుందని, హైదరాబాద్ పర్యావరణాన్ని నిలబెట్టే సుసంపన్నమైన జీవవైవిధ్యం, పచ్చని కవర్ ను నాశనం అవుతుందని ఏఐఓబిసి ఎస్ఏ నాయకులు జి కిరణ్ కుమార్ అన్నారు. ఏఐఓబిసిఎస్ ఏఇప్పటికే 2022లో యూనివర్సిటీ భూమిని రక్షించడానికి జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్రపతికి లేఖ రాసిందని, యూనివర్సిటీ భూమిని రక్షించే పోరాటంలో ఆల్ ఇండియా ఓ బి సి స్టూడెంట్ అసోసియేషన్ భాగమైందన్నారు. ప్రభుత్వ విద్యా స్థలాలను ప్రైవేట్ ఆసక్తులు అప్పజెప్పడానికి అనుమతించేది లేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలన్నారు.

**డిమాండ్స్...**

1.యు ఓ హెచ్ భూమి వేలాన్ని వెంటనే ఆపాలి.

2.వాగ్దానం చేసిన విధంగా మొత్తం 2,324.05 ఎకరాలను యు ఓ హెచ్ కి బదిలీ చేయాలని.

3.యు ఓ హెచ్ యొక్క సరైన భూమిని భద్రపరచడానికి నిపుణుల ప్యానెల్ను ఏర్పాటు చేయాలి.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మంత్రి తుమ్మల భేటీ

ఖమ్మం, మార్చి 14 ( వాయిస్ టుడే ): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో సీతారామ ప్రాజెక్ట్ మిగిలిన పనులపై భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ట్రంక్, సీతారామ ప్రాజెక్ట్ పురోగతి, భూసేకరణ, ఖర్చు, నాణ్యత మరియు భవిష్యత్ ప్రణాళికలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుతం సత్తుపల్లి ట్రంక్ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో, మిగిలిన పనుల పురోగతిని సమీక్షిస్తూ, ప్రాజెక్ట్ నాణ్యత, ఖర్చుల సమీక్ష, పని వేగం తదితర అంశాలను విశ్లేషించారు.



**మంత్రుల ఆదేశాలు:**

1. సత్తుపల్లి ట్రంక్ పనులను ఈ సంవత్సరంలోపు పూర్తి చేయాలి.
2. పంప్ హౌస్ - 4 నిర్మాణాన్ని కూడా ఈ ఏడాదిలో పూర్తి చేయాలి.
3. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఖమ్మం, కొత్తగూడెం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.
4. పని నాణ్యత, ఖర్చు నియంత్రణ, పనుల సమయపాలనపై అధికారులు, కాంట్రాక్టర్లు మరియు సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలి.
5. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమీక్షించి, పనులను మరింత వేగవంతం చేయాలి.
6. ప్రాజెక్ట్ పనుల్లో ఏదైనా సమస్యలు ఎదురైతే వెంటనే సమాచారం అందించాలి.

**సీతమ్మ సాగర్ బ్యారేజీ నిర్మాణం**

రాబోయే మూడు సంవత్సరాలలో బ్యారేజీ నిర్మాణం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ బ్యారేజీ ద్వారా 500 %వీఔ - 600 వీఔ% విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

.....ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గోదావరి జలాలతో సస్య శ్యామలం చేసే సీతారామ ప్రాజెక్ట్ రానున్న రోజుల్లో కీలకం కానుందనీ మంత్రి తుమ్మల స్పష్టం చేసారు. భవిష్యత్ లో కృష్ణా జలాలు ఇబ్బందిగా మారితే సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు స్థిరీకరణ కు సీతారామ ప్రాజెక్ట్ జీవధార గా నిలుస్తుందని , జూలూరు పాడు టన్నెల్ పూర్తయితే పాలేరు రిజర్వాయర్ కు గోదావరి నీళ్ళు చేరితే భవిష్యత్ లో ఉమ్మడి నల్గొండ జిల్లాకు సీతారామ వర ప్రదాయని గా మారుతుందని మంత్రి తుమ్మల ఉత్తమ్ కు వివరించారు.

ఇరువురు మంత్రులు దీర్ఘ కాలిక ప్రయోజనాల కోసం రైతాంగం మేలు కోసం సాగు నీటికి బాటలు వేసే పనులు పై కీలక విషయాలు చర్చించినట్లు మంత్రులు తుమ్మల ఉత్తమ్ తెలిపారు..



## మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఖమ్మం , మార్చి -14 ( వాయిస్ టుడే ): రైతులకు సాగునీరు అందించే మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రైతులకు సాగునీరు అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసుకున్నామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాజెక్టు పనుల పురోగతి, ల్యాబ్, ప్రెజర్ మెయిన్స్, కంట్రోల్ ప్యానెల్స్, మోటార్ల ఏర్పాటు వంటి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఈఈ, డిఈ లు జరుగుతున్న పనుల పురోగతిని మంత్రికి వివరించారు. మంచుకొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించి మిగిలి ఉన్న ప్రెజర్ మెయిన్స్ పనులు మార్చి 25 లోపు పూర్తి చేస్తామని, మార్చి 17 నాటికి మొదటి స్లాబ్ నిర్మాణం అయిపోతుందని, ఆ తదుపరి నాగార్జున సాగర్ కాలువ నుంచి నీటిని తీసుకునేందుకు వీలుగా పనులు చేపడతామని అన్నారు. రైతులతో ఎటువంటి సమస్య లేకుండా సమన్వయం చేసుకుంటూ ఉండాలని, రైతుల పంటలకు నష్టం జరగకుండా పనులు వేగవంతం కావాలని మంత్రి అన్నారు. ఈ తనిఖీలలో మంత్రి వెంట నీటి పారుదల శాఖ ఈఈ అనన్య, డీఈఈ ఝాన్సీ, ఏఈఈ శ్రీరామ్, రాజీవ్ గాంధీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులుపాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా హోళీ వేడుకలు

మానకొండూర్, మార్చి 14 (వాయిస్ టుడే): మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హోళీ వేడుకల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రంగులు చల్లి సంబురాలను ప్రారంభించారు. డీజే పాటలకు సామూహికంగా నృత్యాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రజలంతా హోళీ వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,నందగిరి రవీంద్రచారి,ముస్కు ఉపేందర్ రెడ్డి,ముక్కిస రత్నాకర్ రెడ్డి, బి.రాఘవరెడ్డి,పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణగౌడ్,ఒగ్గు దామోదర్,తాళ్లపల్లి సంపత్ గౌడ్,మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ,అలువాల కోటి, గోపు మల్లారెడ్డి,ఉట్కూరి వెంకట రమణారెడ్డి,అల్లూరి శ్రీనాథ్ రెడ్డి,ద్యావ శ్రీనివాస్ రెడ్డి,అంతగిరి వినయ్ కుమార్,నాంపెల్లి తిరుపతి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బుధారపు శ్రీనివాస్, రెడ్డిగాని రాజు,పోలు రాము, రమేష్,కొండల్ రావు, నోముల అనిల్,బొడ్డు సునిల్,పి.సంపత్,ఎ. శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## కారల్ మార్క్స్ కార్మిక వర్గ పోరాట సిద్ధాంత పోరాటంతో ముందుకు సాగుదాం

### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పిలుపు




ఖమ్మం, మార్చ్ 14 ( వాయిస్ టుడే ): ప్రపంచాన్ని వ్యాఖ్యానించడమే గాక మార్చే విధానాన్ని కారల్ మార్క్స్ సిద్ధాంతాన్ని తయారు చేశారని, ఆ వెలుగులో కార్మిక వర్గ చైతన్యంతో సమాజాన్ని మార్చుటకు ప్రజలు పోరాటాలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మం లో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో కార్ల మార్క్స్ 142వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కారల్ మార్క్స్ చిత్రపటానికి పూ లు వేసి నివాళులర్పించారు. అనంతరం గుమ్మడి నరసయ్య ప్రసంగిస్తూ జర్మనీలో జన్మించి ప్రపంచ దేశాలలో ప్రజలపై జరుగుతున్న పెట్టుబడిదారీ దోపిడీ విధానాలను ఓడించుటకు సిద్ధాంత కృషి చేసి మార్క్సిజం ఆయుధాన్ని అందించారని మార్క్స్ గొప్ప తత్వ వేత్త సామాజిక శాస్త్రవేత్త గా సమాజంలో నిలిచిపోయినారని ఆయన అన్నారు. శ్రమించే వారిపై జాలి, పేదలపై సానుభూతి చాలామంది చూపించిన పరిష్కారం చేయడం అటుంచి చెప్పటం కూడా సాధ్యం కాలేదన్నారు. అనేకమంది శ్రమను అతి కొద్ది మంది చట్టరీత్యా దోచుకోవటం వలన కోటేశ్వరులు కాగలుగుతున్నారని పరమసత్యం చాటి చెప్పిన సిద్ధాంత రూపం కారల్ మార్క్స్ ఇచ్చాడని ఆయన అన్నారు. నేడు భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న పెట్టుబడి దారి దేశంగా ఉన్నదని, కార్మిక వర్గ విలువలను సృష్టించాలని, దోపిడీ విధానాలను ఓడించాలని, అందుకోసం ప్రజలు ప్రజా పోరాటాల్లో విరివిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ మోడీ ప్రభుత్వం నయా పెట్టుబడి దారి కార్పొరేట్ వర్గాలైన ఆదాని అంబానీల పంచన చేరి దేశాన్ని దోచిపెడుతున్నారని, పేద ప్రజలను మరింత పేదలుగా మారుస్తున్నారని వారు విమర్శించారు. నేడు ప్రజలు బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాదంపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్ సీవై పుల్లయ్య, పార్టీ జిల్లా నాయకులు సిహెచ్ శిరోమణి,టీ ఝాన్సీ, కే శ్రీనివాస్,ఆజాద్, పిడిఎస్యు నాయకులు వి వెంకటేష్, టి లక్ష్మణ్, జి అశోక్, యశ్వంత్, ప్రసాద్, చిలకల నరసింహారావు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు



కరీంనగర్, మార్చి14 (వాయిస్ టుడే): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సంపర్క్ విభాగం కరీంనగర్ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తో పాటు ప్రముఖులను ఆర్ఎస్ఎస్ బాధ్యులు డాక్టర్ రమణ చారి, నిరంజన చారి,ఎలగందుల సత్యనారాయణ,పాక సత్యనారాయణ కలిసి హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ బాధ్యులు మాట్లాడుతూ ఆధునిక కాలంలో సామాజిక సమైక్యత,సమిష్టి భావనకు ప్రత్యేకంగా నిలిచినట్లే హెూలీ పండుగకు పురాణ నేపథ్యం ఉందన్నారు. ముఖ్యంగా కాముని దహనం, ప్రహల్లాద చరిత్ర ఈ పండుగతో ముడిపడి ఉన్నాయన్నారు. హెూలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలోఆనందోత్సవాలు, ప్రేమ,ఆప్యాయత, అనురాగాలను మరింత పెంపొందాలని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరి జీవితం రంగుల మయం కావాలి

### - బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు

జమ్మికుంట మార్చ్ 14 (వాయిస్ టుడే): హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజు జమ్మికుంట పట్టణంలో బిజెపి శ్రేణులు ఒకరికొకరు రంగులు చల్లుకొని ఘనంగా హెూలీ ఉత్సవాలు జరుపుకున్నారు. ఉదయాన్నే బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున గాంధీ చౌరస్తా చేరుకొని పట్టణ పుర ప్రముఖులతో కలిసి హెూలి సంబరాల్లో మునిగి తేలారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు వెళ్లి జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ మరియు పోలీస్ సిబ్బందికి రంగులు చల్లి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ లు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి ఒక రంగుల హరివిల్లు అని, కాలానికి అనుగుణంగా మనలో ఆనందాలు నింపే పండుగలతో గొప్పగా శోభిస్తుందని అన్నారు. వసంత రుతువు ప్రారంభంలో వచ్చే హెూలీ అయితే ప్రత్యేకమైనదని,



వయోభేదాలు మరిచి అందరూ వసంతాలాడి మైమరిచే రంగుల పండుగ హెూలీ. పండగ అని, హెూలీ వెనుక సంప్రదాయ విశేషాలెన్నో ఉన్నాయని,

వసంతాగమనంతో ప్రకృతి నవవధువులా ముస్తాబవుతుందని, ఆకుపచ్చని పొదరిళ్లు పూలపూతలతో పులకరిస్తాయని, ఆమని రాకతో ఆనందం తొంగిచూస్తుందని, అంతటా చైతన్యం వెల్లివిరుస్తుందని, వసంత పంచమికి ప్రకృతి అంతా వసంతం లక్షణాలు అంకురిస్తే, హెూలీ పర్వదినంనాటికి వాసంత సౌకుమార్యం పరిపూర్ణంగా ప్రకటితమవుతుందని బిజెపి నాయకులు తెలిపారు. ఫాల్గుణోత్సవం, కల్యాణ పూర్ణిమ, వసంత పున్నమి, హుతాశని పౌర్ణమి, కాముని పున్నమి, మదనోత్సవం, డోలా పూర్ణిమ, అనంగ పూర్ణిమ ఇలా ఎన్నో పేర్లతో ఫాల్గుణ పూర్ణిమ నాడు హెూలీ పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తారని బిజెపి నాయకులు గుర్తు చేశారు. హెూలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగును నింపి,అందరూ ఆయురారోగ్యాలతో, అష్ట, ఐశ్వర్యాలతో ఉండాలని, రైతులు పాడి,పంటలతో వెదజిల్లాలని భగవంతున్ని బిజెపి నాయకులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్, పల్లపు రవి, రాజేష్ ఠాగూర్, కైలాసకోటి గణేష్, మోతే స్వామి, మోదే%శీ% రాజు, బూరుగుపల్లి రామ్, ఠాగూర్ రాకేష్, అప్పల రవీందర్, కృష్ణ, దేవా , షబ్బీర్ పాల్గొన్నారు.



## చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం, మార్చి 14 ( వాయిస్ టుడే ) : మెగాస్టార్ చిరంజీవికి యునైటెడ్ కింగ్డమ్ ప్రతిష్ఠాత్మక "లైఫ్ టైం అఛీవ్ మెంట్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ పబ్లిక్ సర్వీస్"పురస్కారాన్ని ప్రకటించడం పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తంచేశారు. సినిమా,ప్రజా,సంఘ సేవా రంగాలలో చేసిన సేవలకు గుర్తింపుగా చిరంజీవిని ఈ జీవితకాల సాఫల్య పురస్కారానికి ఎంపిక చేశామని అధికార లేబర్ పార్టీకి చెందిన ఎంపీలు నవేందుమిశ్రా,సోజన్ జోసఫ్,బాబ్ బ్లాక్ మెన్ ప్రకటించడం జరిగిందన్నారు. సినిమా హీరోగా లక్షలాది మంది ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొని మెగాస్టార్ గా కీర్తించబడుతున్న చిరంజీవి బ్లడ్,ఐ బ్యాంకులు నెలకొల్పి విశేష సేవలందిస్తున్నారని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు. పద్మవిభూషణ్ పురస్కారంతో భారత ప్రభుత్వం గౌరవించిందని, హీరోగా,డ్యాన్సర్ గా ఆయన ప్రతిభపాటవాలను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించి ప్రశంసించిందని, అక్కినేని నాగేశ్వరరావు నేషనల్ అవార్డ్ అందుకున్నారని మెగాస్టార్ చిరంజీవిని ఎంపీ రవిచంద్ర కొనియాడారు. ఈనెల 19వతేదీన లైఫ్ టైం అఛీవ్ మెంట్ అవార్డు అందుకోనున్న చిరంజీవికి ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చిరంజీవి ఇటువంటి పురస్కారాలు మరెన్నో అందుకుంటూ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.



## మానవజాతి చరిత్రను మలుపు తిప్పిన మహనీయుడు కారల్ మార్క్స్

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

కరీంనగర్, మార్చి14 (వాయిస్ టుడే): ప్రపంచ మానవాళి చరిత్రను మలుపు తిప్పిన మహెూన్నత వ్యక్తి కారల్ మార్క్స్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి కొనియాడారు. సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముకుందలాల్ మిశ్రాభవన్లో కారల్ మార్క్స్ 142వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. 1846లో జర్మన్ భావజాలం గ్రంథం ద్వారా నూతన సిద్ధాంతమైన గతితార్కిక భౌతిక సూత్రాలను ప్రతిపాదించారన్నారు. అత్యధిక ప్రజలకు అమిత సంతోషం కలిగించే వాడే నిజమైన అదృష్టవంతులని తన జీవితం మొత్తం సర్వస్వాన్ని ప్రజల సంతోషానికి అంకితం చేసిన గొప్ప దార్శనికుడు కారల్ మార్క్స్ అని గుర్తు చేశారు. ప్రతి పోరాటంలో మార్క్స్ మార్గదర్శకంగా కనిపిస్తాడని,ప్రపంచ ప్రఖ్యాత సిద్ధాంతవేత్త చారిత్రక భౌతిక వాదం,వర్గ పోరాటం,సోషలిస్టు విప్లవాల గురించి వివరణ ఇస్తూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి. పోరాడితే పోయేదేమీ లేదు,బానిస సంకెళ్లు తప్ప. అనే పిలుపుతో రాయబడ్డ కమ్యూనిస్టు ప్రణాళిక ప్రపంచ ప్రఖ్యాతి చెందిందన్నారు. కార్మిక వర్గానికి వెలుగు బాటలు వేసిందన్నారు. 25 ఏళ్ల సమయాన్ని వెచ్చించి పెట్టుబడిదారి విధానాన్ని కూల్చివేసే పెట్టుబడి గ్రంథాన్ని పూర్తి చేశారని,ఇది కార్మిక వర్గానికి కార్మిక వర్గం చేతికి నూతన ఆయుధాన్ని ఇచ్చిందన్నారు. ఆయన మరణించి142 సంవత్సరాలు గడిచినప్పటికీ మానవాళిపై ఆయన ప్రభావం ఇంకా పెరుగుతూనే ఉందన్నారు. ప్రస్తుతం దోపిడి వర్గాలు మార్క్సిజం లేదని వాదిస్తున్నప్పటికీ కోట్లాది కార్మికులు,పీడిత ప్రజలు తమ విముక్తి కోసం మార్క్సిజాన్ని అనుసరిస్తున్నారన్నారు. ఇప్పటికీ మార్క్సిజమే సమాజాన్ని ముందుకు నడిపించగలదని చరిత్ర నిరూపించిందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను హరించి వేస్తూ పెట్టుబడిదారుల కొమ్ము కాస్తుంది అన్నారు. కరల్ మార్క్స్ స్ఫూర్తితో నిరంతర అధ్యయనం, త్యాగ నిరతితో జిల్లాలో బలమైన ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు డి నరేష్ పటేల్. నాయకులు గజ్జల శ్రీకాంత్, అజయ్,డి.బోగేష్ రాకేష్, లక్ష్మి, రోజా పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

### కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



వాయిస్ టుడే తొర్రూర్ మార్చి 14బీ పాలకుర్తి నియోజకవర్గంలో బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తండ్రి సుంచు రాములు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఝాన్సీ రెడ్డి శుక్రవారం సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వారి కుటుంబానికి అందే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుంచు రాములు మృతి బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేష్ నాయక్, నాయకులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, యాకూబ్ రెడ్డి, చెవిటి సధాకర్, ప్రసాద్ రెడ్డి, గంజి దేవేందర్ రెడ్డి, కిషన్ యాదవ్, రావుల కిషన్ రెడ్డి, తోట అశోక్, సాయి మల్లు, కుమార్ యాదవ్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## దాసరి మల్లయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

### -కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



వాయిస్ టుడే తొర్రూరు మార్చి 14: దాసరి మల్లయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రవీందర్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు దాసరి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఝాన్సీ రెడ్డి శుక్రవారం సందర్శించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం దాసరి మల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి మల్లయ్య తొర్రూరు ఉప సర్పంచ్ గా, డిసిసి ప్రధాన కార్యదర్శిగా, పిఏసిఎస్ వైస్ చైర్మన్, చైర్మన్ గా, పిసిసి సభ్యులుగా సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి అనేకమంది యువకులను ప్రోత్సహించి రాజకీయ ప్రజాసేవలు అందించిన వ్యక్తి దాసరి మల్లయ్య అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కాంగ్రెస్ నాయకులు మరువలేనని అన్నారు. తొర్రూరులో దాసరి మల్లయ్య విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, పెరటి యాకూబ్ రెడ్డి, అనుమాండ్ల దేవేందర్ రెడ్డి,దొంగరి శంకర్, బిక్షం గౌడ్, గంజి ప్రసాద్ రెడ్డి, కిషన్ యాదవ్, దేవేందర్ రెడ్డి, జలీల్, రమేష్ గౌడ్,అల్లం చిన్నకోటయ్య, కుమార్ యాదవ్, అనిత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హెూలీ సంబరాలు

వాయిస్ టుడే తొర్రూర్ మార్చి 14: మండల వ్యాప్తంగా హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయం నుంచి తొర్రూరు పట్టణం తోపాటు మండలంలోని పలు గ్రామాల్లో యువకులు చిన్నారులు పలు ప్రాంతాల్లో తిరుగుతూ రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు రంగులు పూసుకుని ఎంతో ఆనందంగా పండుగ జరుపుకున్నారు.

చిన్నాపెద్దా తేడా లేకుండా రంగులు చల్లుకోగా ఊరూవాడా వర్ణశోభితమైంది. ముఖ్యంగా వతీయువకులు సంబురాల్లో మునిగారు. దోస్తులతో కలిసి బైక్‌లపై తిరుగుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు. కూడళ్ల వద్ద నృత్యాలతో హెూరెత్తించారు. జీవితాల్లో ఆనందాన్ని నింపడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం కాగా పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని రసాయన రంగులతో ఆడకుండా సహజ రంగులతో హెూలీ జరుపుకున్నారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ కృష్ణ కిషోర్, సీఐ గణేష్, డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు మిరియాల సతీష్ రెడ్డి, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ రాజు, జర్నలిస్టులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు హెూలీ వేడుకల్లో రంగులు పూసుకుని ఆనందంగా గడిపారు.



## తపస్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు

వాయిస్ టుడే తొర్రూర్ మార్చి 14: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా హెూలీ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారిలో అరిషడ్వర్గాలైన కామ( కోరికలు), క్రోధ,లోబ, మోహ, మద, మాత్సర్యాలలో మొదటిదైన కోరికల దహనమే కామ దహనమని అనంతరం మనసు పొందే ప్రశాంతత,ఆనందమే హెూలీ పండుగ లోని పరమార్థమని అందుకే ఒకరికొకరు రంగులు చల్లుకుని ఆనందాన్ని తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బుధారపు పృథ్వీరాజ్ , గుజరాతి శివకుమార్,మెరుగు రమేష్ ఆకోజు అరుణ్ కుమార్, రంజిత్ కుమార్, తెమడ హరిబాబు, గుజరాతి శివకుమార్, అమరగొండ మహేందర్, కొండ సుధాకర్,గూగులోత్ వెంకన్న,, వీరేశం, బాల లింగం,లక్ష్మణ్, భోగ నవత, ధనలక్ష్మి, మమత,రశ్మిత, తపస్ జిల్లా మండల బాధ్యులు, ప్రాథమిక సభ్యులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయానికి రూ. 5 లక్షల విరాళం

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 14 : కామారెడ్డి పట్టణంలోని అయ్యప స్వామి దేవాలయానికి మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ రావు గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఐదు లక్షల రూపాయల నగదు ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. కమిటీ సభ్యులు నర్సింగ రావుకి వేద పండితుల చేత ఆశీర్వచనం అందించారు. ఆలయ కమిటి సభ్యులు, నరేందర్ రావు, బాల్ రాజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రామ్మోహన్ పాల్గొన్నారు.







## రంగుల హరివిల్లు హెూళీ మానవాళి ఐక్యతకు ఆనవాళ్లు

### బండి సంజయ్ కుమార్

కరీంనగర్, మార్చి 14 (వాయిస్ టుడే): భారత దేశంలో కులాలకు అతీతంగా అందరూ కలిసి ఆనందంగా జరుపుకునే పండుగ హెూళీ అని, రంగుల హరివిల్లు మానవాళి ఐక్యతకు ఆనవాళ్లు అని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కార్యకర్తలు నాయకులతో కలిసి బీజేపీ పార్లమెంటరీ ఆఫీసు వద్ద హెూలీ సంబరాలు జరుపుకున్నారు.పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి కరీంనగర్ పట్టణంలోని ప్రముఖ కూడళ్ళ గుండా టవర్ సర్కిల్ వద్ద కార్యకర్తలు ప్రజలతో హెూలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, బిజేపీ జిల్లా అధ్యక్షుడు గంగడి కృష్ణారెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రంగు రంగుల రంగేలీ హెూళీని ఉత్సాహంగా జరుపుకున్న బహుజనులు

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్

వరంగల్/నర్సంపేట ( వాయిస్ టుడే )మార్చి 14: వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ దుగ్గొండి మండల పరిధిలోని చలపర్తి గ్రామంలో బహుజనులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ల సమక్షంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ హెూలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న రంగు రంగుల హెూలీ పండుగ సంబరాలను బహుజనులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లతో పాటు గౌడ గీత కార్మికులు, ఫోటో గ్రాఫర్ లతో కలిసి ఉత్సాహంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. భారత దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న హెూలీ పండుగ సంబరాల సందర్భంగా వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరికీ రంగులు విరజిల్లే రంగుల కేళి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఈకార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ బహుజన నాయకులు కొమ్ముక బాబు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, బాబ్జీ, మాచినపల్లి రాజేంద్ర చారి, ముత్యాల శివ ముదిరాజ్, కలకొండ సత్యం చారి గౌడ సంఘం నాయకులు పూజారి రాజు గౌడ్, పూజారి రాంబాబు గౌడ్, పూజారి తిరుమలేష్ గౌడ్, గొడిశాల రవి గౌడ్, కోటగిరి శంకర్ గౌడ్, నెదురు నాగరాజు ముదిరాజ్, కొండ్లె అశోక్, కొండ్లె శ్యామ్, చెల్లోజి రాజు చారి, మేకల రాజేందర్ ముదిరాజ్, గిరి, నరేష్, శివ పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో హెూలీ సంబరాలు

### పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు



హనుమకొండ: హెూలీ పర్వదినం సందర్భంగా శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తన క్యాంపు కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, టీజీవో ప్రతినిధులు, అధికారులతో కలిసి హెూలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. హెూలీ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి స్వీట్స్ అందజేసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉద్యోగులతో కలిసి హెూలీ సంబరాల్లో పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెడుపై విజయమే హెూలీ అర్థం అని, ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, హనుమకొండ టీజీవో అధ్యక్షుడు మురళీధర్ రావు, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆకవరం శ్రీనివాస్ కుమార్, మేన శ్రీను, యం. కిరణ్మయి, శ్రీ ప్రియ, పవిత్ర, శ్రీ లక్ష్మి, హేమలత, ఫణి కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, అప్పయ్య, నవీన్ కుమార్, కోల రాజేష్, శ్రీనివాస్, మాధవ రెడ్డి, రఘుపతి రెడ్డి, వాసం శ్రీనివాస్, విక్రమ్, శ్రీనివాస్ రావు, వినోద్, సంతోష్, సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, రాజేశ్వర్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ శివనగర్‌లో మిన్నంటిన హెూలీ సంబరాలు

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 14 : వరంగల్ శివనగర్ లో హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. శివనగర్ వ్యాప్తంగా ఉదయం నుండే మహిళలు, యువకులు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఒకరికీ ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాల మధ్య హెూలీ పండుగ జరుపుకున్నారు. శివనగర్ ప్రధాన రహదారి పల్లవి ఆస్పటల్ రోడ్డు, నవయుగ కాలనీ, శివ సాయి నగర్,పలు కాలనీ లో వాడవాడనా యువతీ యువకులు హెూలీ సంబరాలలో మునిగితేలారు. ప్రముఖులు మాట్లాడుతూ వసంత మాసంలో వచ్చే ఈ హెూలీ చెడుపై మంచి సాధించిన సందర్భంగా జరుపుకునే హెూలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితం రంగుల మాయం కావాలని, హెూలీ పండుగ ప్రేమ ఐక్యతకు ప్రతిక. ఇలాంటి సందర్భాల్లో అందరు కలిసి ఉత్సాహంగా జరుపు కోవడం ఆనందదాయకం అని, మానవాళి ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.





## హెూలీ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### సంబరాల్లో పాల్గొన్న పలు శాఖల అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాలు

వరంగల్ ( వాయిస్ టుడే ) మర్చి 14 : వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తన కుటుంబ సభ్యుల సమేతంగాఅడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, పలు శాఖల జిల్లా అధికారులు, టి జి ఓ, టి ఎన్జి ఓస్, తదితర సంఘాలు, తోటి ఉద్యోగస్తులతో కలిసి శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హెూలీ వేడుకలను ఉత్సాహంగా ఘనంగా జరుపుకున్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయినీ రాజేందర్ రెడ్డి,గ్రేటర్ వరంగల్ నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఈ వి శ్రీనివాస్, నగర ప్రముఖులు కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి హెూలీ వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సహజమైన రంగులను వినియోగించినందుకు అభినందించారు. హెూలీ పండుగ ఐక్యతకు చిహ్నమని, జాతీయ సమైఖ్యతాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హెూలీ ఒకటని అన్నారు. తాను మొదటిసారి వరంగల్ లో హెూలీ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. హెూలీ పర్వదినం అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ



వేడుకలో కలెక్టర్ కూతురు శ్రీయాన్షి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీయాన్షి అందరికి కుంకుమ తిలకం పెట్టి రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలియజేయడం వేడుకలకు మరింత రంగులద్దింది.

కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా అధికారులు, టీజీవో, టి ఎన్ జి ఓ స్ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హెూలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొని, ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ పండుగను ఉల్లాసంగా జరుపుకున్నారు. జెడ్పి సీఈఓ రామీ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మత్సశాఖ అధికారి నాగమణి, డిపిఆర్ ఓ ఆయూబ్ అలీ, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, రాష్ట్ర కార్యదర్శి కిరణ్మయి, వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్, ఎన్జి ఓస్ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్, హేమ నాయక్, సదానందం, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# జిల్లాలో ఘనంగా జరిగిన హెూలీ వేడుకలు

## హెూలీ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

## వీధి వీధి. వాడ వాడనా.. రంగుల కేళీ

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: హెూలీ పండుగ వేళ హనుమకొండ జిల్లాలో హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. హెూలీ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి వేడుక జరుపుకున్నారు. అనంతరం హనుమకొండ జిల్లా, వరంగల్ జిల్లా కలెక్టర్ లు శ్రీమతి ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ లకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానికంగా అధికారులతో కలిసి హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఇంటికి వెళ్లి హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హనుమకొండ డీ- కన్వెన్షన్ హాల్ నిర్వహించి హెూలీ సంబరాల్లో పాల్గొని యువతను అలరించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ మానస రాంప్రసాద్, సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్ రావు, %జు౦% శ్రీనివాస్ రావు, పల్లకొండ సతీష్, అంబేద్కర్ రాజు, ప్రణీత్, మరియు నాయకులు, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

### వాడ వాడన.. వీధి వీధిన.. హెూలీ కేళీ

హెూలీ సందర్భంగా హనుమకొండ నగరంలో ప్రతీ వాడలు, వీధులు రంగులమయం అయ్యాయి. ఎక్కడ చూసిన చిన్నారుల నుండి వృద్ధుల వరకు రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ సంతోషంగా హెూలీ జరుపుకున్నారు. వయసు భేధం లేకుండా, కులమతాలకు అతీతంగా ఒకరినొకరు పలుకరించుకుంటూ రంగులు రుద్దుకుంటూ కేరింతలు కొడుతూ అప్యాయంగా పలకరించుకుంటూ నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుతంగా వేడుకలను జరుపుకున్నారు.

# ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ బదిలీ బాధాకరం

**ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు.**

**డీఎస్పీ శ్రీనివాస్ బదిలీ ఆపేయాలని ఎల్లారెడ్డి నియోజకవర్గం ప్రజలు**



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 14 : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎల్లారెడ్డి డిఎస్పీగా శ్రీనివాసులు బదిలీ చేపట్టి నా నుండి ఒక్క రిమార్కు కూడా రాకుండా ఉత్తమ డీఎస్పీగా సేవలందించి బదిలీపై వెళ్తున్న డిఎస్పి శ్రీనివాస్ బదిలీ వెంటనే ఆపేయాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు అంటున్నారు ఎల్లారెడ్డి నియోజకవర్గంలోనే డీఎస్పీ శ్రీనివాస్ ఉత్తమ సేవలందించి ప్రజల మందనాలు పొంది బదిలీపై వెళ్లడం బాధాకరమని ఆయనను బదిలీ నిలిపివేయాలని పలువురు. కోరుకుంటున్నారు అయిన చేదించిన కేసులు మరియు అయినా ఎల్లారెడ్డి నియోజక వర్గానికి చేసిన సేవలను ప్రజలు కొని ఆడారు. ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ ఒక పోలీస్ అధికారికంగా కాకుండా ఒక ఎల్లారెడ్డి నియోజకవర్గానికి అన్నగా తమ సేవలు అందించి తెలంగాణ రాష్ట్రంలోనే ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ మల్చుకునే విధానం అభినందనీయమని మరియు ప్రజలతో ఎలా నడుచుకోవాలో తెలిసిన వ్యక్తి ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ అని ప్రజలు అంటున్నారు. అలాంటి మంచి వ్యక్తిని ఎల్లారెడ్డి డీఎస్పీగా కొనసాగించాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.



# దోనెపల్లి వెంకన్న ఆశయాలను సాధిద్దాం

పాలేరు, మార్చి 14 (వాయిస్ టుడే) నియోజకవర్గంలోని జూపెడ గ్రామానికి చెందిన సిపిఎం మండల నాయకుడు దోనేపల్లి వెంకన్న వర్ధంతి సభ శుక్రవారం కోట ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.తొలుతఆయన స్మారక స్తూపానికి మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోనేపల్లి వెంకన్న తాను ఎత్తిన ఎర్రజెండా దించకుండా, చనిపోయేంతవరకు కూడా పార్టీ విస్తరణ కోసం కృషి చేశారని,ఆయన లేక పోవడం పార్టీకి తీరని లోటని, ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు అంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వెంకన్న రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా,పార్టీ మండల నాయకుడిగా, జర్నలిస్టుగా అనేక సేవలందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుళ్లూరు నాగేశ్వర్ రావు, వశపొంగు వీరన్న, బింగి రమేష్, కొత్తపల్లి వెంకన్న, కోట ఉపేందర్ రెడ్డి, సిద్ధుల వెంకన్న, కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, దోనేపల్లి వినయ్, గురువయ్య, నాగమణి, చైతన్య, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా శుక్రవారం రోజున రథోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండుగ జరిగింది.. వేద పండితులు కళ్యాణాచార్యులు ఆలయ అర్చకులు జగన్మోహన్ ఆచార్యులు, చిలకమర్రి రఘునాథ ఆచార్యులు, ప్రత్యేక పూజలు అర్చనలు చేసి స్వామివారిని రథంపై కూర్చోబెట్టి పురవీధుల గుండా తిరుగుచు అందరికీ దర్శన భాగ్యం కలిగించారు. వెంకటేశ్వర భజన మండలి వారిచే భజన కీర్తనలను ఆలకించి, అందరిని ఆకట్టుకున్నారు. జగిత్యాల జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత స్వామివారిని దర్శించుకున్నారు... ఈ కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపకులు వంశి వర్ధన్ రావు, విష్ణువర్ధన్ రావు, ఆలయ కమిటీ సభ్యులు బోడగం మల్లన్న, సుర కంటి నాగిరెడ్డి, అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, కనపర్తి శ్రీనివాస్, ఉట్నూరి గంగాధర్, నేరెళ్ల లక్ష్మయ్య, గ్రామ పెద్దలు, గ్రామ నాయకులు, ప్రజాపతినిధులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం



కోదాడ/నడిగూడెం ,మార్చ్14 (వాయిస్ టుడే ప్రతినిధి): సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం రామాపురం, రెవెన్యూ పరిధిలో ఉన్న 190 సర్వే నెంబర్లో గుట్టపై వేంచేసి ఉన్న, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ,వేద పండితుల సాక్షిగా, భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. రామాపురం , కృష్ణానగర్ , బరాకత్ గూడెం,చెందిన భక్తులు కమిటీగా ఏర్పడి దాతల సహకారంతో కార్యక్రమాలు నిర్వహించారు. రామాపురం, ఈకే పేట ,కృష్ణానగర్, బారాకత్ గూడెం, ముకుందాపురం, తెల్లబల్లి ,ఈకే పేట, పరిసర గ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులు , ప్రజా ప్రతినిధులు,పాల్గొన్నారు. అనంతరము భక్తుల సహకారంతో, కమిటీ ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఈ గ్రామంలో ఇసుక హక్కు మాదే.. నిబంధనలు మాకు లేవు

రాయికల్(వాయిస్ టుడే ): రాయికల్ మండల కేంద్రానికి అతి సమీపంలో గల ఇటిక్యాల గ్రామంలో అనాధికారిక ఇసుక గుత్తేదారు కమిటీ ఇటీవల వేసుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి ఈ గ్రామంలో ఇసుక తవ్వకం హక్కు మాదేనని ఎవరైనా తాహసిల్దార్ అనుమతి పొందినప్పటికిని మా కు సుంకం చెల్లించాలని లేనియెడల వాహనాలను నడవనివ్వమంటూ పలు ఇసుక రీచ్ కు అనుమతి ఉన్న వాహనదారులకు బెదిరింపులు రావడంతో వారు అవాక్కయ్యారట వందలాది రూపాయలు చెల్లించి డిడి ద్వారా తాహసిల్దార్ కార్యాలయంలో అనుమతి తీసుకుంటే అదనంగా డబ్బులు అడగడం పట్ల వాళ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.




### భూగర్భ జలాల పతనం.. మానవ మనుగడకే శాపం

విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరుపుతుంటే భూగర్భ జలాలు పూర్తిగా ఇంకిపోయి సమీప గ్రామాలలో ఈ వేసవి కాలంలో అత్యధిక నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది ఇప్పటికే గ్రామంలో గల వాగులో నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా అనుమతి ఉన్న దానికంటే ఎక్కువ తోతుగా తవ్వకాలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం సంబంధిత శాఖ మైనింగ్ రెవెన్యూ అధికారులు దీనిపై విచారణ జరిపి ఈ గ్రామాన్ని ఇసుక రీచ్ పరిధిలోంచి తొలగించి భూగర్భ జలాలు కాపాడాలని సామాజిక సేవకులు ప్రజాసంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీఎం దిష్టిబొమ్మ దగ్ధానికి బీఆర్ఎస్ యత్నం

## పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట



కాజీపేట, వాయిస్ టుడే: కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకతను అసెంబ్లీ సమావేశంలో సమస్యలను ఎత్తిచూపితే స్పీకర్ ను ఏక వచనంగా సంబోధించారన్న ఒక సాకుతో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేసినందుకు నిరసనగా శుక్రవారం సాయంత్రం కాజీపేట బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధానికి యత్నించారు. బీఆర్ఎస్ పార్టీ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్, జిల్లా నాయకులు జనార్దన్ గౌడ్ హాజరై మాట్లాడుతూ అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా అడ్డుకునే ప్రయత్నంలో భాగంగానే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి చేతిలో 90% శాతం మోసపోయామని తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలన మీద అవగాహన లేదని, కల్లబొల్లి మాటలు చెప్పి అమలు కానీ హామీలు ఇచ్చి ఈరోజు ప్రజలను వంచినారని, ఇక ప్రజలు తిరుగుబాటు మొదలైందని తెలిపారు. ఈ బడ్జెట్ సమావేశంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేనియెడల బీఆర్ఎస్ పార్టీ ప్రజా పోరాటం మొదలు పెడతామని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను దహనం చేయడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో ఇటు పోలీసులకు, ఇటు బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య కాసేపు తోపులాట జరిగింది. చివరకు బీఆర్ఎస్ నేతల చేతుల్లో నుండి సీఎం దిష్టిబొమ్మ ను పోలీసులు గుంజుకొని బీఆర్ఎస్ నేతలను చెదరకొట్టారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు పోలీస్ స్టేషన్ ఎదుట కాసేపు ధర్నా చేసి తమ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎం.డి అఫ్జల్, పాలడుగుల శివకుమార్, కాటాపురం రాజు, బరిగల వినయ్, ఎస్.కే మహమూద్, కుమ్మరి కోటిలింగం, తేలు సారంగపాణి, ఎం.డి సోనీ, సుంచు రఘురాం, దువ్వ కిట్టు, బొల్లె కుమార్, కుమ్మరి రాజేందర్, గాజుల విజయ్, మేకల బాబురావు, వీరస్వామి, మంద శ్రీనివాస్, కొత్త మల్లేష్, పాము రాజేష్, ఇమ్మడి రవి, బండి రాంచందర్, గబ్బెట కరుణ్, సుంచు అశోక్, హుస్సేన్, మోజెస్, తండమల్ల వేణు, మంద రాజ్ కుమార్, మైలారం శంకర్, సిరిపాక కుమార్, వెంకట స్వామి, పరిదల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# తేజస్విని రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే నాయిని

## గ్రూప్-1 పరీక్ష ఫలితాల్లో 532.5 మార్కులు సాధించిన తేజస్విని

హనుమకొండ, వాయిస్ టుడే: వరంగల్ పశ్చిమ నియోజవర్గ పరిధిలోని 57 వ డివిజన్ గాంధీనగర్ కాలనీకి చెందిన జిన్నా విజయ్ పాల్ రెడ్డి హేమలత దంపతుల కుమార్తె తేజస్విని రెడ్డి ఇటీవల విడుదలైన గ్రూప్ -1 పరీక్ష ఫలితాల్లో 532.5 మార్కులు సాధించగా విషయం తెలుసుకున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం తేజస్విని ఇంటికి వెళ్లి ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో గ్రూపు-2 మొదటి ప్రయత్నంలోని మండల పంచాయతీ గా ఎంపికైన విషయం పట్ల ఎమ్మెల్యే నాయిని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, భవిష్యత్ లో తేజస్వినికి అండగా నిలుస్తామని ఇచ్చారు. కూతురు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మంచి ఫలితాలకు ప్రోత్సహించిన తేజస్విని తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, డివిజన్ వాసులు శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.



# ఉనికిచర్లలో బీఆర్ఎస్ భారీ బహిరంగసభ

## స్థలాన్ని పరిశీలించిన మాజీమంత్రి హరీష్ రావు, ముఖ్య నేతలు

హనుమకొండ, వాయిస్ టుడే: త్వరలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ లో నిర్వహించనున్న రజతోత్సవ వేడుకల భారీ బహిరంగ సభ వేదిక ఖరారైంది. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల లోని రింగురోడ్డుకు ఆనుకొని ఉన్న స్థలాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఫైనల్ చేశారు. సభా స్థలిని పరిశీలించేందుకు ఇటీవల వరంగల్‌కు వచ్చిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు శుక్రవారం రెండో సారి వరంగల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల ప్రాంతంలోని సభా వేదిక స్థలాలను పరిశీలించారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చూడాలని ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులకు, పార్టీ శ్రేణులకు హరీష్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని. నరేందర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.




## పెట్టుబడిదారి దోపిడీ నుండి శ్రామిక వర్గానికి విముక్తి మార్గం చూపిన మార్క్స్

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 14: దోపిడీ సమాజం నుండి విముక్తి పొందాలంటే వర్గ పోరాటాలు చేయాలని, సమ సమాజ స్థాపన జరగాలంటే మార్క్సిజం పునాదులపై ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు . స్థానిక మంచికంటి భవన్ లో కార్ల్ మార్క్స్ 142 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ కార్ల్ మార్క్స్ మరణించి 142 సంవత్సరాలు గడుస్తున్నపటికి ప్రస్తుతం ఉన్న సమాజ పరిణామ క్రమంలో చెక్కుచెదరని మార్క్సిజం సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన కార్ల మార్క్స్ జీవితాన్ని అందరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు . కార్ల్ మార్క్స్ జీవించి ఉన్న కాలంలో అనేకమంది తాత్వికవేత్తలు అనేక రకాలుగా సమాజాన్ని వర్ణించారని సమాజంలో ఉన్న సమస్యలు వెలుగు తీశారని ఆ సమస్యల పట్ల రకరకాల పరిష్కార మార్గాలు చూపినప్పటికీ 23 సంవత్సరాల యుక్త వయసు ఉన్న కార్ల్ మార్క్స్ సమాజాన్ని పరిశీలించడం కాదని, వ్యవస్థనే మార్చాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ దోపిడి విధానంపై క్యాపిటల్ గ్రంథాన్ని ప్రపంచానికి అందజేసిన మహోన్నత వ్యక్తి కార్ల్ మార్క్స్ అని అన్నారు. పెట్టుబడిదారి సమాజంలో వస్తున్న అనేక రుగ్మతలకు ప్రత్యామ్నాయ మార్గాలు వెతకాలంటేమార్క్సిజం ద్వారానే సాధ్యమని అన్నారు. దోపిడీ విధానానికి వ్యతిరేకంగా వర్గ పోరాటాలు నిర్మించి సమ సమాజాన్ని నిర్మించే మార్క్సిజం సిద్ధాంతాలను పునికిపుచ్చుకొని కార్ల్ మార్క్స్ చూపిన సిద్ధాంత బాటలో నడిచే విధంగా ప్రతి ఒక్కరు ప్రతినబునాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్, జి రాజారావు వై వెంకటేశ్వరరావు, నాగకృష్ణ,నాజర్ పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ తిరుపతమ్మ, గోపయ్య స్వామి కల్యాణం

పాలేరు,మార్చి14: (వాయిస్ టుడే)నియోజకవర్గంలోని ధర్మ తండా సమీపంలో శుక్రవారం శ్రీ లక్ష్మి తిరుపతమ్మ, గోపయ్య స్వాముల కల్యాణం వైభవంగా జరిగింది.ప్రతి ఏడాది పాల్గుణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ తిరుపతమ్మ- గోపయ్య స్వామి కల్యాణం వేడుకలను ఘనంగా ఈ ఏడాది కూడా పౌర్ణమి రోజున ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు చిలకమర్రి స్వామినాథ్ వారి బృందం రంగబాలాజీ, సందీప్ స్వామి, కోయిల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో కల్యాణం జరిపించారు.తొలుత గణపతి పూజ, గౌరీ పూజ చేసిన అర్చకులు జిలకర, బెల్లం అనంతరం స్వామివారికి కల్యాణ నిర్వహించారు. పదుల సంఖ్యలో దంపతులు పీతలపై కుర్చోని స్వామి వారి కల్యాణం జరిపించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామములోని భక్తులు మాజీ సర్పంచ్ పీపీలి బిక్షం దంపతులు తండా లోని ప్రజలు దేవాలయ కమిటీ నెంబర్లు పాల్గొనగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఎండలు మండుతున్నందున మంచి నీటి సౌకర్యం తో పాటు భారీగా టెంట్లు వేశారు. కల్యాణం అనంతరం గిరిజనులు నృత్యాలు చేశారు. భక్తి పాటలకు డ్యాన్సులు వేశారు.ఈ కార్యక్రమంలో కల్యాణ నిర్వహాకులు వడ్డియా లచ్చిరాం, జర్పుల వీరన్న, జర్పుల భద్రు, చెరుకుపల్లి వీరయ్య, జర్పుల బీక్యా,జర్పుల భద్రు,కిరణ్మయి, జర్పుల కృష్ణ-గోజి, జర్పుల ధర్మ-సరిత, జర్పుల బిక్షం- ప్రమిళా, వస్తాయా శంకర్-అరుణ, కొమ్ము మల్లయ్య-వీరమ్మ దంపతులు ఫీతలపై కుర్చున్నారు. జర్పుల బిక్షం, జర్పుల ధర్మ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు.

## లోక్యతండాలో హొలి వేడుకలు ప్రారంభం

### వేలాదిగా పాల్గొన్న గ్రామ ప్రజలు, బంధు, మిత్రులు

పాలేరు, మార్చి 14( వాయిస్ టుడే) : పాలేరు నియోజకవర్గంలో లోక్యతండా,జగ్మల్ తండాలో మూడు రోజుల హొలి సంబురాలు ప్రారంభమైయ్యాయి. బంజారుల పెద్ద గేరియా, కారోబార్ ఇద్దరు హొలి వేడుకలను శుక్రవారం డప్పు దరువేసి ప్రారంభించారు. గ్రామ నాయకులు మాజీ జడ్పీటీసీ వడ్డియా రాంచంద్రు నాయక్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డియా సెట్రామ్ నాయక్, మాజీ ఎంపీటీసీ జర్పుల బాలాజీ నాయక్, శ్రీనివాస్, వడిత్యా రాజు నాయక్, శ్రీను నాయక్ తదితర పెద్దలు హొలి వేడుకలను ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో భాగంగా మొదటి రోజు శుక్రవారం సాయంత్రం లోక్యతండా, జగ్మల్ తండాలో కోలాటం కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు తండాల్లో ప్రారంభమైన బజారుల కోలాటం సందర్శకులను ఎంతగానో కనువిందు చేసింది.బంజారా సంస్కృతి సంప్రదాయాలను అద్దం పట్టే విధంగా కోలాటం చేస్తూ బంజారులు సందడి చేశారు. లోక్యతండా, జగ్మల్ తండాలోని చౌరస్తాలో కోలాటమాడారు. వందలాధి మంది యువతీ, పెద్దలు, చిన్నారులు అందరు కలిసి బంజారా ఆటపాటలతో చెర్రా అంటూ కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. ఈ కోలాటానికి రాష్ట్ర నలుమూలల నుంచి బందువులు, స్నేహితులు వచ్చి తిలకించారు. మహిళలు బంజారా నృత్యాలు చేశారు. ఆటా పాటలతో సందడి చేశారు. యువత కేరింతలు కొట్టారు. ఎంతో సందడిగా సాగింది. లోక్యతండా పంచాయతీ పరిధిలోని జగ్మల్ తండాలో హొలి సంబురాలు ఘనంగా జరిగాయి. మాజీ ఎంపీటీసీ జర్పుల బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఎంతో సందడిగా కోలాటం కార్యక్రమం జరిగింది. యువకులు డ్యాన్సులతో సందడి చేశారు. మహిళలు డ్యాన్సులతో సందడి చేశారు.







## బంజారాలతో కలసి హెూలీ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: హెూలీ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తుర్కపల్లి మండలం బిల్యా నాయక్ తండా లో గిరిజన మహిళలు ,యువకులతో కలిసి రంగులు చల్లుకుంటూ హెూలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గిరిజన మహిళలు రంగులు పూశారు.అలాగే, మహిళతో కలిసి మాస్ డ్యాన్స్ చేశారు. డప్పు కొడుతూ అక్కడ ఉన్న వారందరిలో జోష్ నింపారు. ఇక, తనదైన శైలిలో స్టేప్పులు వేస్తూ ఉత్సాహంగా కనిపించారు.కులం ,మతం చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు పాల్గొనే వేడుక హెూలీ అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా ఈ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## రాయికల్‌లో హెూలీ సందడి

### అంబరాన్నంటిన రంగుల సంబరాలు

రాయికల్ (వాయిస్ టుడే) : రాయికల్‌లో హెూలీ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. చిన్నా,పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రంగుల పండగలో మునిగిపోయారు. మహిళలు ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు హెూలీ సందడిని మరింత రంగుల మయం చేశారు.గల్లీ గల్లీగా రంగుల పాటలు మారుమ్రోగాయి.పరస్పరం రంగులు చల్లుకుంటూ, ఆనందోత్సాహాలతో హెూలీ ఆటలు ఆడారు. పిల్లలు రకరకాల రంగులతో ముద్దుగా ఆటలు ఆడుతుండగా, యువకులు రంగుల పిచికారీలతో ఉత్సాహం చూపించారు.రాయికల్ అంతటా రంగుల హంగులతో పండగ సందడి నెలకొంది. హెూలీ ఆనందాన్ని పంచుకుంటూ,అందరూ ఒకరినొకరు పలకరించుకుని పండగకు కొత్త శోభ తెచ్చారు. రంగుల మయమైన రాయికల్ హెూలీ సంబరాలతో అంబరాన్నంటింది.

## గ్రూప్స్ ఫలితాల్లో సత్తా చాటిన వీర్నపల్లి మండల వాసి



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా : టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్స్ ఫలితాల్లో వీర్నపల్లి మండలానికి చెందిన కమటం తిరుపతి సత్తా చాటాడు. వీర్నపెల్లి మండలం శాంతినగర్ కు చెందిన కమటం తిరుపతి గ్రూప్ 1 ఫలితాల్లో 427 మార్కులు సాధించాడు. అదేవిధంగా గ్రూప్ 2 ఫలితాల్లో స్టేట్ ర్యాంక్ 128, రాజన్న జోన్ లో 21 ర్యాంక్ సాధించాడు. 2018 సంవత్సరంలో కానిస్టేబుల్ గా ఎంపిక అయ్యాడు. అదే సంవత్సరంలో ఎస్సైగా ఎంపికై ప్రస్తుతం డిచ్ పల్లి 7వ బెటాలియన్ లో ఆర్ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. గ్రూప్స్ కు ఎంపిక కావడం పట్ల వీర్నపెల్లి మండల మరియు శాంతినగర్ గ్రామ ప్రజలు, కుటుంబీకులు అభినందనలు తెలిపారు. అతని భార్య కావ్య హైదరాబాద్ గాంధీనగర్ లో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్నారు. తిరుపతి తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ ఉన్నత చదువులు చదివించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే విజయం సాధించగలిగానని తెలిపారు. శాంతినగర్ వాసులు అభినందనలు తెలిపారు.

## హెూలీ రంగుల ప్రతి ఒక్కరి జీవితాలు సంతోషంగా ఉండాలి: హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 15 హుస్నాబాద్ హుస్నాబాద్ ప్రతినిధి బీ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి చిన్న పెద్ద తేడా లేకుండా కులమతాలకు అతీతంగా అందరూ హెూలీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు



ఉదయం నుండే వీధుల్లో రంగుల కేలీలాడుతూ సందడి చేశారు అంతేకాకుండా హుస్నాబాద్ పట్టణంలో ప్రత్యేకంగా మహిళలు హెూలీ ఆడుతూ నృత్యాలు చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు ఈ హెూలీ పండుగ హెూలీ రంగుల ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషంగా రంగుల మయంగా ఉండాలని హెూలీ పండుగ ప్రశాంత వాతావరణంలో ఆనంద ఉత్సవాల మధ్య పట్టణంలో జరుపుకోవడం జరిగింది అంతేకాకుండా పట్టణంలో మార్వాడీలు రాజస్థానీయులు హెూలీ పండుగను వారి సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవడం జరిగింది.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మార్చి-14 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలను ప్రతి ఒక్కరు ఆనంద ఉత్సవాల మధ్య రంగుల పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. చిన్న పెద్ద తేడా లేకుండా కులమతాలకు అతీతంగా రంగులు చల్లుకున్నారు. ఒకరికొకరు అలయ్ బలయ్ తీసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్, జెడ్పిటిసి ఐల రమేష్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించి విజయానికి ప్రతీకగా జరుపుకునే హెూలీ పండుగ, మన అందరి జీవితాలు రంగుల మయం కావాలని కోరుకుంటూ, కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ హెూలీ అని అన్నారు. అలాగే ప్రజలందరి జీవితాలలో కొత్త రంగులు వెదజల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..



# ఎర్ర జెండాలను నామరుపాలు లేకుండా చేస్తామనడం బిజెపి నరేంద్ర మోడీకి తగదు

**గత బిఆర్ఎస్ కెసిఆర్ పాలనలో తెలంగాణ ఉద్యమ కారులకు అన్యాయం చేశారు.**

**తెలంగాణ సాయుధ పోరాట యోధులు**

**సిఎం రెవంత్ రెడ్డి సర్కారు గుర్తించాలి.**

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.**



వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 15 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్ గుట్టల్లో అమరవీరుల 77వ వర్ధంతి సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో 2026 నాటికి ఎర్ర జెండాలను నామరుపాలు లేకుండా చేస్తామనడం బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.

శుక్రవారం నాడు హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గుట్టల్లో అనభేరి సింగిరెడ్డి అమరుల 77వ వర్ధంతి సందర్భంగా అసువులు బాసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుల స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం భూషణ గట్లల్లో అమరులైన అనభేరి ప్రభాకర్ రావు సింగిరెడ్డి భూపతిరెడ్డితో పాటు మరో 10 మంది అమరులు ముస్కు చోక్కరెడ్డి , ఏలేటి మల్లారెడ్డి అయిరెడ్డి భూంరెడ్డి,తూమోజు నారాయణ ,నల్లగొండ దామోదర్ రెడ్డి,ఇల్లందుల పాపయ్య,పోరెడ్డి రాంరెడ్డి, నల్లగొండ రాజారాం,సిక్కోడు సాయిలు, రొద్ల మాధవరెడ్డి తోపాటు మహ్మదపుర్ గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల వెంకన్న అసువులు బాసిన సమాధుల వద్ద పూలమాలలు వేసి చాడ వెంకటరెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు.

అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం లేకుండా నేడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చేది కాదని గత బిఆర్ఎస్ కెసిఆర్ పాలనలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు తెలంగాణ ఉద్యమ కారులకు అన్యాయం చేశారని నేడు కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి పాలనలొ తెలంగాణ సాయుధ పోరాట యోధులకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో పని చేసిన ఉద్యమ కారులకు న్యాయం జరిగేలా సాయుధ పోరాట యోధుల పేరు చరిత్ర పుటల్లో లిఖించే విదంగా హైదరాబాద్ లో అమరవీరుల స్మృతి వనం విగ్రహలు ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి ఎనుముల రెవంత్ రెడ్డి అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ సిపిఐ మండల కార్యదర్శి గడిపె మల్లేశ్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్య నారాయణ,యెడల వనేష్ కిష్టపురం లక్ష్మణ్, అందే అశోక్,హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు నాగేల్లి లక్ష్మారెడ్డి,గూడేం లక్ష్మి,ముద్రకొల రాజయ్య, అందే చిన్న స్వామి, బత్తుల బాబు, చాడ శ్రీదర్ రెడ్డి,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజివరెడ్డి, కొయడకొమురయ్య, పిట్టల బాలయ్య,ఎగ్గోజు సుదర్శన్ చారి, బొజ్జపూరి రాజు,ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామగల్ల నరేష్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల ప్రసాద్,మాజీ ఎంపిటిసి సభ్యులు పిట్టల సుధాకర్, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,మౌటం బాలయ్య,పొదిల కుమారస్వామి,ఇంద్రాల మల్లయ్య,అనభేరి ప్రభాకర్ రావు మనవరాల్లు భావాని,వాసంతి పాల్గొన్నారు